శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, అక్టోబరు 13, ప్రభాతవార్త** : మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి సోమవారం సాయంత్రానికి 14273 క్యూసెక్కుల వంతునవరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 74.066 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 0, ఎన్ఎఫ్‌సికి 50, పెన్నా డెల్టాకు 0, కండలేరు వరద కాలువకు 0 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 100.044 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే చర్యలు తప్పవు

- నిర్దిష్ట గడువులోగా సమస్యలను పరిష్కరించాలి
- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల



**నెల్లూరు కలెక్టరేట్ అక్టోబర్ 13, ప్రభాతవార్త** ప్రజాసమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికారులను హెచ్చరించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా రెవెన్యూ అధికారి విజయకుమార్, డిపివో శ్రీధర్‌రెడ్డి, హౌసింగ్ పీడీ వేణుగోపాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను జాప్యం లేకుండా వెంటనే పరిష్కరించేందుకు ఆయాశాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా భూసమస్యలు, ఇతర రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు. ప్రతి అర్జీని కూడా క్షుణ్ణంగా పరిశీలించి ప్రజలు సంతృప్తి చెందేలా నిర్దిష్ట గడువులోగా నాణ్యమైన పరిష్కారం చూపించాలని, పరిష్కరించలేని సమస్యను ఎందుకు పరిష్కరించలేకపోతున్నారో అర్జీదారులకు వివరించాలన్నారు. వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఛాంపియన్ ఫార్మర్ (వ్యవసాయ విజేతలు) విధానాన్ని ప్రయోగాత్మకంగా అమలు

- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల




**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబర్ 13, ప్రభాత వార్త** రోజురోజుకు పెరుగుతున్న ఖర్చులతో వ్యవసాయం ద్వారా ఆదాయార్జన తగ్గిపోతున్న నేపథ్యంలో జిల్లాలో వినూత్నంగా ఛాంపియన్ ఫార్మర్ (వ్యవసాయ విజేతలు) అనే నూతన విధానాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేయబోతున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాల్లో పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్, సీజనల్ వ్యాధులు, వ్యవసాయం, ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల బాధితులకు పరిహారం చెల్లింపు తదితర అంశాలపై సబ్‌కలెక్టర్లు, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడీవోలు, తహశీల్దార్లతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మండలంలోని ఒక గ్రామంలో నెలలో ఒకరోజు సివిల్ రైట్స్ డే నిర్వహించాలన్నారు. జిల్లాలో యానాదులు ఎక్కువగా ఉన్నందున వారికి అధిక ప్రాధాన్యత నివ్వాలన్నారు. కేవలం భూ సంబంధ విషయాలే కాకుండా మిగిలిన అన్ని సమస్యలపై చర్చించాలన్నారు. మండల, డివిజనల్ స్థాయిలో పరిష్కారమయ్యే కేసులను జిల్లా కేంద్రం వరకు తీసుకురాకూడదన్నారు. వ్యవసాయంపై సమీక్షిస్తూ జిల్లాలోని అర్హత కలిగిన ప్రతి ఒక్క కౌలు రైతుకు సిసిఆర్సి కార్డులు అందజేయాలన్నారు. వారికి బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా వ్యవసాయాన్ని రైతుకు లాభసాటిగా తయారు చేసేందుకు జిల్లాలో నూతన విధానాన్ని అవలంబిస్తున్నామన్నారు. ఇందుకుగాను జిల్లాలోని 722 గ్రామ పంచాయతీల నుండి ఔత్సాహిక రైతులను ఎంపిక చేసి వారిని వ్యవసాయ విజేతలుగా తీర్చిదిద్దుతామన్నారు. వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలను పాటిస్తూ పంట పురోగతిని చూపిస్తూ, ప్రత్యామ్నాయ పంటలపై మొగ్గు చూపేవారుగా, సాగు నీటి నిర్వహణలో నైపుణ్యం సాధించేవారిగా, మంచి ఎరువులు, పురుగుమందుల నిర్వహణ పద్ధతులు పాటించే విధంగాను, సాగులో మెరుగైన వ్యవసాయ యంత్రాలను ఉపయోగించే విధంగా, పోస్ట్ హార్వెస్ట్ టెక్నిక్‌లను ఉపయోగించడం, మార్కెటింగ్‌పై అవగాహన కల్పించడం, సేంద్రియ వ్యవసాయాన్ని ఆచరించడం తదితర నైపుణ్యాలను అందిపుచ్చుకునే విధంగా తయారు చేస్తామన్నారు. వారిని ఆదర్శంగా తీసుకుని మిగతా రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుకు మరలే విధంగా అలాగే ఆధునిక సాంకేతికత మేళవించి వ్యవసాయాన్ని లాభసాటిగా చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. విత్తనాల దశ నుండి పంట అమ్మకం దశ వరకు అన్ని పరిస్థితుల్లో వారికి చేదోడుగా ఉంటామన్నారు. అదేవిధంగా వర్షాలు పడే ప్రస్తుత కాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ యం. వెంకటేశ్వర్లు, డిఆర్ఓ విజయ్ కుమార్, జడ్పీ సీఈవో మోహన్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి, సోషల్ వెల్ఫేర్ డిడి శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## టిడ్కో ఇళ్ళ కోసం అర్హులందరూ దరఖాస్తు చేసుకోండి

కమిషనర్ వై.ఓ నందన్ పిలుపు



**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబర్ 13, ప్రభాతవార్త** : నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో నిర్మించిన టిడ్కో గృహాలను అర్హులైన వారికి అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, గృహాలు అవసరమైన వారు స్థానిక సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ వై.ఓ నందన్ తెలియజేశారు. సోమవారం కమాండ్ కంట్రోల్ హాల్ నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో టిడ్కో గృహాల అంశంపై కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో 17,520 గృహ నిర్మాణాలను పూర్తిచేసి అర్హులైన లబ్ధిదారులకు అందిస్తున్నామని తెలిపారు. టిడ్కో గృహాలలో 300 చ.అ వైశాల్యం గల 16,144 గృహాలను అర్హులైన వారికి ఉచితంగా అందజేస్తున్నామని తెలిపారు. 365 చ.అ వైశాల్యం గల విభాగంలో 352 గృహాలు, 430 చ.అ వైశాల్యంతో 1024 గృహాలను నిర్మించామని వివరించారు. అందించే టిడ్కో గృహాలలో 13,559 గృహాలు ఇప్పటివరకు రిజిస్ట్రేషన్ చేసు కునివాటిలో 11 వేల గృహాలలో లబ్ధిదారులు నివాసం ఉంటూవారి స్వాధీనంలో ఉన్నాయని పేర్కొన్నారు.

❖ ఇల్లు మంజూరైనప్పటికీ ఇప్పటివరకు గృహాలలో చేరని లబ్ధిదారుల రిజిస్ట్రేషన్లు రద్దు చేసి అర్హులైన నూతన లబ్ధిదారులకు ఆయా గృహాలను కేటాయిస్తామని కమిషనర్ తెలిపారు. 365 చ.అ వైశాల్యం గల గృహాల విభాగంలో 67 గృహాలను పూర్తిస్థాయిలో సిద్ధం చేసి లబ్ధిదారులకు అందజేశామని, 430 చ.అ వైశాల్యం గల గృహాల విభాగంలో 294 గృహాలను పూర్తిచేసి లబ్ధిదారులకు అందించామని తెలిపారు. అయితే 365 చ.అ విభాగంలో కేవలం రెండు కుటుంబాలు, 430 చ.అ విభాగంలో 67 కుటుంబాలు మాత్రమే నివాసం ఉంటున్నారని, గృహాలను స్వాధీనం చేసుకున్నప్పటికీ, ఆ గృహాలలో నివాసం ఉండని వారి రిజిస్ట్రేషన్ క్యాన్సిల్ చేసి కొత్త లబ్ధిదారులకు వాటిని స్వాధీనం చేస్తామని కమిషనర్ తెలిపారు. ఇప్పటివరకు రిజిస్ట్రేషన్ చేయించుకోని గృహాలకు సంబంధించిన లబ్ధిదారులు నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలోని హౌసింగ్ సెక్షన్ ను సంప్రదించి 32 ఏ ఫామ్ ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియలో పాల్గొనాలని కమిషనర్ తెలియజేశారు.

## అసలు కలెక్టరేట్లో కేర్ టేకర్ ఉన్నారా..?




- తన పేరు మీద చెక్కులు డ్రా చేసే దాంట్లో ఉన్న శ్రద్ధ కలెక్టర్ కార్యాలయం వసతుల్లో శూన్యం
- త్రాగు నీరు, శానిటరీ, సదుపాయాలలో విఫలం
- సెక్యూరిటీ, అటెండర్‌లపై పెత్తందారుగా కేర్ టేకర్ వ్యవహార శైలి

**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబర్ 13, ప్రభాతవార్త** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో దాదాపు అధికారులు ఉద్యోగస్తులు అంతా కలిపి 200 మంది ఉండగా దాంట్లో 50 మంది మహిళలే ఉన్నారు అనునిత్యం కలెక్టర్ కార్యాలయంకి వచ్చి పోయే ప్రజలు ఒక వంద మంది దాదాపుగా రోజు వస్తూపోతుంటారు వీళ్ళకి మంచినీటి వసతి కల్పించాల్సిన బాధ్యత ఒక కేర్ టేకర్ దే కాని, ఏమాత్రం అంటి అంటనట్టు తన వ్యవహార శైలి కనిపిస్తుంది ఒక సానిటరీ విషయంలో గానీ, మధ్యాహ్న భోజన డైనింగ్ హాల్ వసతి గాని కల్పించాల్సిన బాధ్యత పూర్తిగా బాధ్యత పూర్తిగా బాధ్య అతనికే ఉంటుంది కానీ కలెక్టరేట్లో కేర్ టేకర్ మాత్రం అన్నింట్లో విఫలమే అని చెప్పుకోవచ్చు, 2024 సంవత్సరంలో అప్పటి కలెక్టర్ హరి నారాయణన్ కొంతమందికి బాధ్యతలు అప్పగిస్తూ ఆర్డర్ విడుదల చేయడం జరిగింది దాంట్లో కేర్ టేకర్‌గా కలెక్టరేట్, కంటింజెన్సీ, స్టేషనరీ బిల్లులు, వీడియో కాన్ఫరెన్స్ హాల్/ గోల్డెన్ జూబ్లీ హాల్/ కస్తూరిబా కళాక్షేత్రం/ పినాకిని గెస్ట్ హౌస్ నిర్వహణ, ఫర్నిచర్ కంటింజెంట్ బిల్లుల నిర్వహణ, సర్వీస్ పోస్టేజ్, టెలిఫోన్, టెలిగ్రామ్, విద్యుత్ మొదలైన వాటి నిర్వహణ, క్లీన్ గ్రీన్, బడ్జెట్ నంబర్ స్టేట్‌మెంట్, రెవరెండ్ భవనాల మరమ్మతులు, నిర్వహణ. ఒక కేర్ టేకర్‌కి అప్పగించారు. కాని పినాకిని గెస్ట్ హౌస్ పరిస్థితి అధ్వానంగా మారిపోయింది, కార్యకలాపాలకి కేర్ అఫ్‌గా మారిపోయింది అని చెప్పుకోవచ్చు, సీసీ కెమెరాలు లేని కారణంగా అక్కడికి ఎవరు వస్తున్నారు పోతున్నారు. తెలియదు, పినాకిని గెస్ట్ హౌస్ వెనుక వైపు గదులు లైతే శిథిలాల వ్యవస్థలోనే ఉన్నాయి క్లీన్ అండ్ గ్రీన్ అయితే తన ఆంటీ అంటన్నటే, కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ తీసుకోవాలి అంటే సరైనా నెట్ సౌకర్యాలు లేక కలెక్టర్ బంగ్లాలో వీడియో కాన్ఫరెన్స్ తీసుకునే పరిస్థితి గత కలెక్టర్ హయాంలో చూసిందే స్వయంగా గత కలెక్టర్ ఆనంద్ నెట్టు గురించి చెప్పడం గమనార్హం స్టేషనరీ బిల్లులు కానీ మరమ్మతులు బిల్లులు కానివ్వండి ,తానే స్వయంగా ఖర్చు పెట్టాడని అతని పేరు మీదే గత సంవత్సరకాలం నుండి లక్షల్లో బిల్లులు చెక్కుల రూపంలో అతని పేరుమీద తీసుకోవడం, ఇక్కడ విశేషం మంచినీటి క్యాన్లు అయితే దాదాపు, కలెక్టర్ కార్యాలయంలో 20 సెక్షన్లు ఉండగా ఇక్కడ ప్రతి ఒక్కరూ తమ సొంత నిధులతో త్రాగు నీరు కొనుక్కోవడం తాగుతుండడం జరుగుతుంది. కలెక్టర్ కార్యాలయానికి జిల్లా అధికారులు కానీ అర్జీదారులు గాని తమ త్రాగునీరు వెంట తీసుకొని రావాల్సిందే, ఇంత జరుగుతున్నా ఉన్నతాధికారులు ఇతనిపై చర్యలు తీసుకోకపోవడం గమనార్హం, ఇప్పటికైనా నూతనంగా వచ్చిన కలెక్టర్ కానీ జాయింట్ కలెక్టర్‌గాని కేర్ టేకర్ పై ఎలాంటి చర్యలు తీసుకుంటారు వేచి చూడాల్సిందే.

## శ్రీ ముందర పొట్టెమ్మ తల్లి తిరునాళ్ల పోస్టర్ ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే



**కావలి, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** కావలి రూరల్ మండలం అన్నగారి పాలెం సమీపాన వేంచేసి ఉన్న అమ్మలుగన్న అమ్మ శ్రీ ముందర పొట్టెమ్మ తల్లి, దేవతా సహిత శ్రీ గంగమ్మ తల్లి తిరునాళ్ల మహోత్సవము ఈనెల 17వ తేదీ శుక్రవారం నుండి 19వ తేదీ ఆదివారం వరకు అంగరంగ వైభవంగా ఎంతో భక్తి శ్రద్ధలతో జరుగుతున్నవి. ఈ తిరునాళ్లకు సంబంధించిన పోస్టర్లను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కావలి నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సోమవారం తన నివాసంలో ఆలయ కమిటీ సభ్యులు, అన్నగారి పాలెం, తుమ్మలపెంట పంచాయతీల గ్రామాల పెద్దల సమక్షంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ని ఆలయ కమిటీ సభ్యులు తిరుణాలలో పాల్గొని అమ్మవార్లను దర్శించుకుని పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరడం జరిగింది. తప్పకుండా విచ్చేస్తానని ఆలయ కమిటీ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు దుశ్యాలవాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అన్నగారి పాలెం, తుమ్మలపెంట పంచాయితీల గ్రామాల పెద్దలు పాల్గొన్నారు.

## బహిరంగ సభకు వచ్చే ప్రజలకు మంచినీరు, రవాణా, వైద్య సదుపాయాలు బాగా కల్పించండి

రాష్ట్ర పట్టణ పురపాలక శాఖామాత్యులు డాక్టర్ పొంగూరు నారాయణ



**నెల్లూరు, అక్టోబర్ 13, ప్రభాతవార్త-వైద్యం** : బహిరంగ సభకు వచ్చే ప్రజలకు మంచినీరు, రవాణా, వైద్య సదుపాయాలు బాగా కల్పించాలని రాష్ట్ర పట్టణ పురపాలక శాఖామాత్యులు డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు .ఈనెల 16న ప్రధాని నరేంద్రమోదీ కర్నూలు జిల్లా పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ సభ ఏర్పాట్లలో మంత్రి నారాయణ బిజీగా ఉన్నారు. సోమవారం ఉదయం అమరావతిలో సీఆర్డీఏ భవనం ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి అనంతరం నేరుగా కర్నూలుకి వచ్చి సభా ప్రాంగణానికి చేరుకున్నారు. రాగమయూరి గ్రీన్ హిల్స్ వద్ద ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూంలో ప్రధాన మంత్రి పర్యటన ఏర్పాట్ల పై రెవెన్యూ !! రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి వర్యులు అనగాని సత్యప్రసాద్, ఆర్థిక శాఖ మంత్రి వర్యులు పయ్యావుల కేశవ్, రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, రవాణా శాఖా మంత్రి వర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ల తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.

❖ ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ప్రధాని మోదీ పర్యటన ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించి, ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలన్నారు.. ప్రధాని మోదీ పర్యటన రీత్యా భద్రత ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండాలని మంత్రులు సూచించారు.. బహిరంగ సభకు వచ్చే ప్రజలకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా మంచినీరు, రవాణా, వైద్య సదుపాయాలు కల్పించాలన్నారు..

❖ సమావేశంలో ఐఏఎస్ అధికారి విజయ సునీత, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర , అనంతపురం ఎంఎల్ఏ దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ,ఆదోని ఎంఎల్ఏ డా.పార్థసారథి, కమలాపురం ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి, కందుకూరు ఎమ్మెల్యే నాగేశ్వర రావు, కనిగిరి ఎమ్మెల్యే నరసింహా రెడ్డి, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా (ఏపీఐఐసీ) మంతెన రామరాజు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌కు స్వాగతం పలికిన ఎంపీ వేమిరెడ్డి

**నెల్లూరు రూరల్, అక్టోబర్ 13, ప్రభాతవార్త** భారత ప్రధాని నరేంద్ర మోడీని, అలాగే కేంద్ర మంత్రులను కలిసేందుకు ఢిల్లీకి చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్‌కి నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సాదర స్వాగతం పలికారు. సోమవారం ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్‌లో సీఎంని, లోకేష్‌ని కలిసి వారికి ఆహ్వానం పలికారు. రాష్ట్రంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలతో పాటు గూగుల్ అనుబంధ సంస్థ రైడన్ ద్వారా విశాఖలో రూ. 84 వేల కోట్లతో ఏర్పాటు కానున్న డేటా సెంటర్ పై ప్రధాని నరేంద్ర మోడీతో సీఎం చంద్రబాబు చర్చించనున్నారు.

## ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ కోటి సంతకాల సేకరణ



**నెల్లూరు , అక్టోబరు 13 ప్రభాతవార్త విద్య** సోమవారం నగరంలోని స్థానిక రాంజీ నగర్ లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సిటీ కార్యాలయంలో.. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటుకు అప్పగిస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి నెల్లూరు సిటీ ఇన్ చార్జ్ , ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ప్రారంభించా రు. అనంతరం మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ముద్రించిన ,పాంప్లేట్ ను, సంతకాల సేకరణ ఫారాన్ని ఆవిష్కరించారు. నియోజకవర్గ స్థాయిలో చంద్రశేఖర్ రెడ్డి మొదటి సంతకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూరాష్ట్రంలో స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి కేవలం 11 మెడికల్ కళాశాలలు మాత్రమే ఉంటే వైయస్ జగన్మోహన్ రెడ్డి హయంలో ఏకంగా 17 నూతన మెడికల్ కళాశాలల ను తీసుకువచ్చారని తెలిపారు .నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ (పిపిపి ) మోడ్ అని చెబుతూ అన్ని వ్యవస్థలను ప్రైవేటుకు కట్టబెడుతుందని అరోపించారు. రాష్ట్రంలో దశలవారీ గా 17 మెడికల్ కళాశాలను ప్రారంభించాలనే సంకల్పంతో జగన్మోహన్ రెడ్డి గారు పనిచేసి ఇప్పటికే 7 మెడికల్ కళాశాలలను పూర్తి చేశారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షను కూడా లెక్కచేయకుండా మెడికల్ కళాశాలను ప్రైవేటుపరం చేయడం సిగ్గుచేటన్నారు. ఈరోజు మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరిస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తమపార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. అందులో భాగంగానే వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి పిలుపుమేరకు మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, నెల్లూరు నగర నియోజక వర్గంలో లక్ష సంతకాలను సేకరిస్తామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం పూర్తి చేసి జగన్మోహన్ రెడ్డి గారి అధ్యక్షతన గవర్నర్ గారికి పంపి కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకునేలా ఒత్తిడి తెస్తామన్నారు. అప్పటికి ప్రభుత్వం వెనక్కు తగ్గకపోతే కోర్టుల ద్వారా న్యాయపోరాటం చేస్తామన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మిన్నంటిన పాలవల్లి పద్మనాథరెడ్డి కుమార్తెల రోదనలు



**కావలి, అక్టోబర్ 13, ప్రభాతవార్త** : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాలవల్లి పద్మనాభరెడ్డి (58) రోడ్డు ప్రమాదంలో ఆదివారం రాత్రి మృతి చెందడం జరిగింది. ఆయన పార్థివదేహాన్ని కావలిలోని వారి స్వగృహానికి సోమవారం తీసుకురావడం జరిగింది. తన తండ్రి పద్మనాభరెడ్డి ఇప్పుడే వస్తానమ్మా అని చెప్పి వెళ్లి మృతుడిగా తిరిగి రావటం చూసి జీర్ణించుకోలేని ఆయన కుమార్తెలు లిఖిత, తనుజాల రోధనలు ఆ ప్రాంతం అంత మిన్నంటాయి. వారి రోధనలు చూసి అందరూ ఆవేదన చెందారు. వారిని ఓదార్చడానికి ఎంత మంది ప్రయత్నించినా ఎవరికి సాధ్యం కాలేదు. అన్ని తానై ఎంతో అల్లారుముద్దుగా పెంచిన పెద్ద చేసిన తనతండ్రిని ఈ విధంగా చూస్తామని అనుకోలేదని గుండెలు పగిలేలా రోదిస్తూ ఆ ప్రాంతమంతా రోగనాలతో మిన్నంటాయి. భార్య మాధురి, కుమార్తెలు లిఖిత, తనుజ లను ఓదార్చటం ఎవరివల్ల కాలేదు. వారి కుటుంబ సభ్యులను భగవంతుడు మనోధైర్యాన్ని కలిగించి ధైర్యం ఇవ్వాలని అక్కడికి వచ్చిన అందరూ కోరుకోవడం జరిగింది.



## నెల్లూరు నగర శివార్లలో రోడ్డు ప్రమాదం

- ఇద్దరు మృతి మరో ఇద్దరికి తీవ్ర గాయాలు





**నెల్లూరు క్రైమ్, అక్టోబర్ 13, ప్రభాతవార్త** : నెల్లూరు నగర శివార్లలోని ప్రశాంతి నగర్ సమీపంలో జాతీయ రహదారిపై సోమవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలై చికిత్స పొందుతున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే.. కోవూరు పట్టణ పరిధిలోని ఇంద్రలోక్ అవెన్యూలో షేక్ మస్తాన్ వలి డ్రై క్లీనర్స్ వ్యాపారం నిర్వహిస్తున్నారు. నగరంలోని ప్రముఖ హాస్పిటళ్లు, హోటళ్లలోని దుప్పట్లు, బెడ్ షీట్లు ఇతర దుస్తులను కాంట్రాక్టు పద్ధతిలో తీసుకొని శుభ్రపరచి తిరిగి అందజేస్తుంటారు. ఈ క్రమంలోనే సోమవారం ఉదయం మస్తాన్ వలీ కుమారుడు షేక్ మన్సూర్ (28), తమ వద్ద వాహనానికి డ్రైవర్‌గా పనిచేస్తున్న విడవలూరు మండలం ఊటుకూరు గ్రామానికి చెందిన సురేష్ రెడ్డి (49), తమ వద్ద పనిచేసే అనిల్, షమీమ్, అన్సార్ అనే వారిని వెంటబెట్టుకుని శుభ్రం చేసిన దుస్తులను తమ వాహనంలో నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు బయలుదేరారు. ఈ క్రమంలో జాతీయ రహదారిపై పెన్నా వంతెన దాటగానే మూడవ మైలుకు వెళ్లే సర్కిల్ సర్కిల్ వద్ద వెనుక నుండి వస్తున్న లారీ వీరు ప్రయాణిస్తున్న వాహనాన్ని వెనుక నుండి బలంగా ఢీ కొట్టింది. దీంతో వీరి వాహన ముందు ఉన్న మరో లారీని వెనుక నుండి బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో డ్రైవింగ్ చేస్తున్న సురేష్ రెడ్డి, అతని పక్కన సీటులో కూర్చున్న మన్సూర్‌లు తీవ్ర గాయాల పాలై అక్కడికక్కడే మృతి చెందారు. వాహనం ట్రక్కులో కూర్చున్న అన్సార్, షమీమ్ లకు తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన సమాచారం అందుకున్న నార్త్ ట్రాఫిక్ ఎస్ఐ బలరామిరెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని శతకాత్రులను అంబులెన్స్ ద్వారా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదం వలన జాతీయ రహదారిపై స్తంభించిపోయిన ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.

### ఇంద్రలోక్ అవెన్యూలో విషాదఛాయలు

ఈ ప్రమాదంలో ఇంద్రలోక్ అవెన్యూకు ఇద్దరు వ్యక్తులు మృతి చెందడంతో ఆ ప్రాంతంలో విషాదఛాయలు అనుముకున్నాయి. ప్రమాదంలో మృతి చెందిన మన్సూర్‌కు కొంతకాలం కిందటే వివాహమైంది. ఒక కుమారుడు ఉన్నాడు. ఇదే ప్రమాదంలో మృతి చెందిన ఊటుకూరుకు చెందిన సురేష్ రెడ్డి కొన్ని నెలల కిందటే మస్తాన్ వలి వద్ద డ్రైవర్ గా చేరారు. ఆయన కూడా ఇంద్రలోక్ లోనే నివాసం ఉంటున్నారు. ఒకే ప్రాంతానికి చెందిన ఇద్దరు వ్యక్తులు, అందులోనూ స్థానికులు ఎంతో కలివిడిగా ఉండే మస్తాన్ వలీ కుటుంబంలో జరిగిన విషాద ఘటన అందరిని కలిచి వేస్తోంది.

## ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ఆర్డీఓ



**నెల్లూరు అగ్రికల్చర్, అక్టోబర్ 13, ప్రభాతవార్త** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా సోమవారం ఆర్డీఓ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో నెల్లూరు ఆర్డీఓ ఎస్ఎస్ అనూష ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సమస్యలలో నెల్లూరు నగరంలో ఆక్రమణలో ఉన్న కొన్ని స్థలాలను విడిపించమని ప్రజలు విజ్ఞప్తి చేశారని వివరించారు. సాధారణంగా భూ సమస్యలు, భూములు కోల్పోయిన రైతుల పరిహారం చెల్లింపులపై వినతిపత్రాలను బాధితులు అందజేస్తున్నారని వెల్లడించారు. పరిష్కరించేందుకు వీలున్న సమస్యలను సకాలంలో ఆయా సమస్యలకు పరిష్కార మార్గం చూపుతున్నామని ఆమె తెలిపారు.

## కండలేరులో చేపల మాఫియా పై చర్యలు తీసుకోండి

– యానాదుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి పత్రం



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** యానాదుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. కండలేరు జలాశయంలో అక్రమంగా చేపల వేట సాగిస్తూ యానాదుల పొట్టకొడుతున్న మాఫియా పై చర్యలు తీసుకోవాలని కోరుతూ యానాదుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి నిరసన తెలియజేయడమైనది. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి, చేపల మాఫియా కు వ్యతిరేకంగా ప్లకార్డులు చేతబూని పెద్ద ఎత్తున నినదించడమైనది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కెసి పెంచలయ్య మాట్లాడుతూ కండలేరు జలాశయం పరిధిలో 25 కాలనీలో 400 మంది సభ్యత్వం కల్గి ఉన్నారని, వేలాది మంది యానాదులు జలాశయం పై ఆధారపడి జీవనం సాగిస్తున్నారన్నారు. అయితే కొంతమంది ముఠాగా ఏర్పడి ఇతర జిల్లాల నుంచి సంబంధం లేని వ్యక్తులను తీసుకొచ్చి అక్రమంగా చేపల వేట సాగిస్తూ యానాదుల పొట్ట కొట్టడం దారుణమని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరగా కలెక్టర్ సానుకూలంగా స్పందించారని, వెంటనే చర్యలు తీసుకోవాలని మత్స్యశాఖ జేడీని ఆదేశించారు. అని తెలిపారు. ఈ కార్యక్రమంలో యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెసి పెంచలయ్య, జిల్లా అధ్య క్షులు మానికలమురళీ,మహిళా అధ్యక్షురాలు చెంబేటి ఉష, యూత్ లీడర్ బిట్రా ప్రసాద్, సోమయ్య పాల్గొన్నారు.

## జస్టిస్ బిఆర్ గావాయ్ జరిగినదానికి ఖండిస్తున్నాం : ఏంఆర్‌పిఎస్




**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ పై జరిగిన దాడి అనాగరికమని దానిని ఎంఆర్పిఎస్ ఖండిస్తున్నట్లు నెల్లూరు జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు అంబేద్కర్ మాదిగ ఉపాధ్యక్షుడు ఉదయ కృష్ణ మాదిగలు తెలిపారు. సోమవారం తిక్కన భవన్‌లో జరిగిన ప్రజా విజ్ఞప్తుల దినంలో కలెక్టర్ హిమాన్షు శుక్లకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం ధర్నా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ప్రతి జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారని అతను కూడా ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అగ్రకురాల వారు కానందున ఈ దాడి చేశారన్నారు దాడి చేసిన వారిని విచారణ జరిపి కఠినంగా శిక్షించాలని భవిష్యత్తులో ఇలాంటివి మరలా పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలని వారు కోరారు వీరి వెంట జిల్లాలోని అన్ని మండలాల ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రన్న విద్యుత్ వెలుగులుతో రూరల్ ప్రజలకు 24 గంటల కరెంటు



**నెల్లూరు రూరల్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సోమవారం ఎమ్మెల్యే కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు కరెంటు కష్టాలు లేకుండా చేసేందుకు ప్రభుత్వం బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. 9,139 కోట్ల రూపాయల వ్యయంతో రాష్ట్రవ్యాప్తంగా 3ఫేస్, 24 గంటల కరెంటు సరఫరా పనులు శరవేగంగా జరుగుతున్నాయని చెప్పారు.నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఇప్పటికే 97 శాతం పనులు పూర్తయ్యాయని, మరో పది రోజుల్లో మిగతా పనులు పూర్తి చేసి ప్రజలకు అంకితం చేయనున్నామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఇంత విస్తృతంగా, సమగ్రంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం ఇదే మొదటిసారి. ప్రజలందరికీ కరెంటు కష్టాలు తొలగించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించిన ఈ ప్రాజెక్ట్ ప్రజలకు మేలుచేస్తుంది, అని చెప్పారు. రూరల్ నియోజకవర్గంలో 50 కోట్ల రూపాయల వ్యయంతో 18 గ్రామాలు, 3 డివిజన్లలో సుమారు 28 వేల కుటుంబాలు మొత్తం 80 వేల మంది ప్రజలకు నిరంతర కరెంటు సరఫరా అందించడానికి పనులు వేగంగా సాగుతున్నాయని ఎమ్మెల్యే వివరించారు.చంద్రన్న విద్యుత్ వెలుగులు పేరుతో ఈ కార్యక్రమాన్ని అతి త్వరలో ప్రజలకు అంకితం చేయనున్నట్లు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వెల్లడించారు. ఈ మహత్తర ప్రాజెక్టు విజయవంతం కావడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనేత నారా లోకేష్, భారత ప్రధాని నరేంద్రమోడీ గారి ఆశీస్సు లు లభిస్తున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ కరెంటు సమస్యలు శాశ్వతంగా పరిష్కారమవుతాయని, ఇది రాష్ట్ర అభివృద్ధిలో కీలక మైలురాయిగా నిలుస్తుందని కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నమ్మకం వ్యక్తం చేశారు.

## మున్సిపల్ కౌన్సిలర్‌కు ఘన సన్మానం



**ఆత్మకూరు, అక్టోబరు13, ప్రభాతవార్త:** ఆత్మకూరు మున్సిపాల్టీకి స్వర్ణాంధ్ర ఉత్తమ మున్సిపాల్టీగా రాష్ట్ర అవార్డు వచ్చింది. ఈ అవార్డు అందుకున్న ఆత్మకూరు మున్సిపల్ కమీషనర్ గంగాప్రసాద్‌ను ఆత్మకూరు 9వ వార్డు కౌన్సిలర్ , తెలుగుదేశం పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు కొప్పోలు రమాదేవి ఆధ్వర్యంలో సోమవారం పట్టణ ఇతర కౌన్సిలర్లు కూటమి ప్రభుత్వ నేతలు ఘనంగా సన్మానించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతులమీదుగా అవార్డును అందుకున్న మున్సిపల్ కమీషనర్ గంగాప్రసాద్‌ను మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మకూరుకు ఉత్తమ మున్సిపాల్టీ అవార్డు అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, పూర్తి సహకారం అందించిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి, ధన్యవాదాలు తెలిపారు. ఉత్తమ మున్సిపాల్టీగా అవార్డు లభించేందుకు మున్సిపల్ కమీషనర్ ఆధ్వర్యంలో మున్సిపల్ అన్ని శాఖల సిబ్బంది ఎంతో శ్రమించి ఆత్మకూరుకు ఈ అవార్డు లభించడం ఆత్మకూరు పట్టణ ప్రజలకు లభించిన పురస్కారంగా భావిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు సూరా భాస్కర్‌రెడ్డి, పెంచలయ్య యాదవ్, మహబూబ్‌బాషా, కూటమి నేతలు కుదుముల సుధాకర్‌రెడ్డి, బిజెపి అధ్యక్షుడు నున్నా సంతోష్‌కుమార్, టిడిపి నేతలు రాష్ట్ర మహిళా నాయకురాలు పులిమి శైలజారెడ్డి, సుబ్బానాయుడు, సురేష్‌బాబు,కొప్పోలు చిన్న పరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం భారీ కేక్‌ను కట్‌చేసి అందరికి పంచిపెట్టారు , మున్సిపల్ కమీషనర్ గంగాప్రసాద్‌ను శాలువాలు, పూలమాలలు, బొకేలతో ఘనంగా సన్మానించారు.

## పంట కాలువ ఆక్రమణలు తొలగించి సాగునీరు అందించాలని గిరిజనుల వినతి



**మనుబోలు అక్టోబర్ 13 ప్రభాతవార్త :** మనుబోలు మండలంలోని పిడూరు సీతారామపురంలో పంటకాలువను పూడ్చి ఆక్రమించారని,ఆక్రమణల వలన కిందవుండే పది ఎకరాల పొలాలకు నీరు అందని పరిస్థితి ఏర్పడిందని అక్కడ గిరిజన రైతులు సోమవారం నాడు తహసిల్దారు రమాదేవికి వినతపత్రం అందజేశారు. ఆ భూములను గతంలో ప్రభుత్వం సిజెఎప్ కింద గిరిజనులకు ఇచ్చిందని , ఆభూములకు పైన ఉన్నవాళ్ళ కాలువ లను పూడ్చి కింద పొలాలకు నీరు అందకుండా ఆక్రమించారని వారు తెలిపారు.ఈ సమస్యపై విచారించి పరిష్కరిస్తామని తహసిల్దారు తెలిపారు. ఈకార్యక్రమంలో కోవూరు కృష్ణయ్య, చెముడుగుంట శ్రీనివాసులు,కోవూరు మనోహర్ ,కోవూరు మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన కౌలు చట్టం తీసుకురావాలి



**కోవూరు, అక్టోబరు 13 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం నూతన కౌలు చట్టం తెస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిందని, ప్రస్తుతం అది ఏమైందని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం నాయకుడు తళ్లూరు గోపాల్ అన్నారు. ఈ మేరకు సోమవారం కోవూరు తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత కౌలు చట్టం సరిగా లేదని, ఆ లోపాలను సవరించి తాము అధికారంలోకి రాగానే భూ యజమాని సంతకంతో సంబంధం లేకుండా గ్రామ సభల ద్వారా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇస్తామని హామీ ఇచ్చిందన్నారు. పాత చట్టాలను రద్దు చేసి కొత్త చట్టాలను తెస్తామని వ్యవసాయ శాఖ మంత్రి ప్రకటించినా.. 18 నెలలు దాటినా ఆ చట్టం నేటికీ ఆమోదం కాలేదన్నారు. నేటికీ కౌలు రైతులకు కష్టాలు కొనసాగుతూనే ఉన్నాయన్నారు. పంటలు సాగు చేయకపోయినా భూ యజమానులకు అన్నదాత సుఖీభవ ఇచ్చిన ప్రభుత్వం కౌలు రైతులకు మాత్రం నిబంధనల పేరుతో ఇవ్వడం లేదన్నారు. కులాలతో సంబంధం లేకుండా భూమి లేని కౌలు రైతుకు పెట్టుబడి సాయం కింద 20 వేలు ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నేతలు గండవరపు శేషయ్య, బుజ్జయ్య, ఖాదర్ మస్తాన్, మోహన్‌రావు, చిట్టిబాబు, రామచంద్రయ్య, తదితరులు ఉన్నారు.

## యూరియా విషయంలో రైతులకు ఆందోళన వద్దు



**కోవూరు, అక్టోబరు 13 ప్రభాతవార్త :** కోవూరులోని పడుగుపాడు రైల్వే యార్డులో సోమవారం యూరియా లోడ్‌తో వ్యాగన్ రావడం జరిగింది. ఈ మేరకు దానిని కోవూరు సహాయ సంచాలకులు అనిత పరిశీలించారు. ఈ సందర్భంగా సహాయ వ్యవసాయ సంచాలకులు అనిత మాట్లాడుతూ ప్రస్తుతం ఈ వ్యాగన్‌లో 2600 మెట్రిక్ టన్నుల యూరియా రావడం జరిగిందని అందులో నెల్లూరు జిల్లాకు 1780 మెట్రిక్ టన్నులు, తిరుపతి జిల్లాకు 820 టన్నులు వచ్చాయన్నారు. ప్రస్తుతం కోవూరు వ్యవసాయ శాఖ సబ్ డివిజన్‌లో రబీ సీజన్ ప్రారంభం అవుతున్న నేపథ్యంలో నాలుగు మండలాలకు సంబంధించి 400 మెట్రిక్ టన్నులు సిద్ధంగా ఉంచేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఎకరాకు మూడు బస్తాల చొప్పున యూరియా అందించేలా ప్రణాళికలు కూడా రూపొందించడం జరిగిందన్నారు. ప్రస్తుతం యూరియా కోసం ఈ సీజన్‌లో వ్యవసాయం సాగు చేసే రైతులు 1బీ ఆధార్‌తో వారి వారి పరిధిలో ఉన్న రైతు సేవా కేంద్రాల్లో ఉన్న గ్రామ వ్యవసాయ సంచాలకుల ద్వారా కార్డులు తీసుకో వాలన్నారు. తద్వారా రైతుకు అవసరమైన యూరియాను కార్డుల ద్వారా పంపిణీ చేసేలా చర్యలు తీసుకో వడం జరుగుతుందన్నారు. రైతులెవరూ యూరియా విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

## రాపూరు మండలానికి 25 మంది నూతన ఉపాధ్యాయులు



**రాపూరు,అక్టోబరు13ప్రభాతవార్త :** డిఎస్సీ 2025లో ఎంపికైన 25 మంది ఉపాధ్యాయులను రాపూరు మండలానికి కేటాయించినట్లు రాపూరు మండల విద్యాశాఖాధికి గుండవోలు శ్రీనివాసులు సోమవారం తెలి పారు. ఇందులో ప్రాథమిక పాఠశాలలకు సంబంధించి 10 మంది, ఉన్నత పాఠశాలలో 15 మందికి విధులు జిల్లా విద్యాశాఖాధికారి కేటాయించారన్నారు. నూతనంగా ఉపాధ్యాయులుగా ఉద్యోగాలలో జాయిన్ అవుతున్న ఉపాధ్యాయులు మండల విద్యాశాఖాధికారిని కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన నూతన ఉపాధ్యాయులకు ముందుగా అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయులు విధులలో చేరే రోజు చూపిస్తున్న ఉత్సాహాన్ని, ఉత్తేజాన్ని పదవీ విరమణ వరకు ఇలాగే చూపించి విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాలని కోరారు. ఎందరో విద్యార్థులకు మీ బోధనల ద్వారా మంచి భవిష్యత్‌ను ప్రసాదించాలని, ప్రతి ఒక్కరు ఆదర్శవంతమైన ఉపాధ్యాయులుగా పేరు ప్రఖ్యాతులు తెచ్చుకోవాలని ఆయన నూతన ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలో నూతనంగా విధులలో చేరిన ఉపాధ్యాయులు, పలువురు సిఆర్‌పిలు,కార్యలయం సిబ్బంది వున్నారు.

## ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా వైద్యపరిక్షలు నిర్వహించుకోవాలి



**రాపూరు,అక్టోబరు13ప్రభాతవార్త :** మండలంలోని ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా వైద్య పరిక్షలను నిర్వహించుకోవాలని రాపూరు బిట్1 యం. ఎల్.హెచ్.పి సురేఖ కోరారు. సోమవారం రాపూరు సచివాలయం వద్ద వెపినాపి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రజలకు వైద్యపరిక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు బి.పి, షుగర్ వంటి వైద్యపరిక్షలను నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నెల 2వ సోమవారం సచివాలయం వద్ద బి.పి, షుగర్ పరిక్షలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేయడంతో పాటు వ్యాధి త్రీవతను బట్టి వారిని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం పంపించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని వినియో గించుకోవాలని కోరారు. రాపూరు పట్టణ ఆరోగ్య కార్యకర్త కాంతమ్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ వైద్య పరిక్షలలో సూపర్‌వైజర్ సుప్రజ, యంపిహెచ్ఎ(మేల్) వరదయ్య, ఆరోగ్య కార్యకర్త హరిత, పలువురు అశాలు, తదితరులున్నారు.

## గోనుపల్లిలో మృతురాలి కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సాయం



**గోనుపల్లి(రాపూరు),అక్టోబరు13ప్రభాతవార్త :** మండలంలోని గోనుపల్లి పంచాయితీలోని ఆరుంధతీయవాడలో సోమవారం చేవూరు పెంచలమ్మ మృతి చెందారు. దీంతో గోనుపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఈగా రాజా రెడ్డి అమె నివాసానికి చేరుకొని ఆమె బౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. పెంచలమ్మ మృతి పట్ల వారి కుటుంబానికి సంతాపం తెలిపారు. ఆమె కర్మకాండల నిమిత్తం రూ. 5వేల నగదు ఆందజేశారు. రాజా రెడ్డి తన సొంత నిధులతో పేదలు మరణిస్తే వారి అంత్యక్రియలకు రూ. 5 వేలు సాయం చేస్తున్నారు. దీంతో పాటు గత నెలలో రెండు ఎస్టీకాలనీలకు, బోంతల సంఘానికి సోంత నిధులతో మెటల్ రోడ్డు వేసి ప్రజల ఇబ్బందులు తీర్చారు. దీంతో ఆయన సేవలను పలువురు కోనియాడుతున్నారు.

## లైసెన్స్‌లు లేకుండా టపాసులు విక్రయిస్తే కఠిన చర్యలు



**రాపూరు,అక్టోబరు13ప్రభాతవార్త :** రాబోయే దిపావళి సందర్భంగా ఎవరైనా లైసెన్సులు లేకుండా టపాసులు విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాపూరు ఎస్ఐ యం. వెంకట రాజేష్ తెలిపారు. సోమవారం రాపూరు పోలీస్ స్టేషన్‌లో ఆయన టపాసుల విక్రయాలపై విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమంగా అనుమతులు లేకుండా టపాసుల గోడౌన్‌లు నిర్వహిస్తే కేసులు నమొదు చేయడం జరుగుతుందని తెలిపారు. దీంతో పాటు లైసెన్స్ దారులు వారికి ఇచ్చిన కాలపరిమితిలోనే టపాసులు విక్రయించాలన్నారు. కోంత మంది లైసెన్స్ వున్న దుకాణాల నుండి టపాసులు తెచ్చుకోని విక్రయిస్తుంటారని వారికి కూడా టపాసులు విక్రయించే అనుమతులు లేవన్నారు. ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న దృష్ట్యా దుకాణదారులు తగిన భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. దీపావళి సందర్భంగా పిల్లలు టపాసులు కాల్చే సమయంలో తల్లితండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా అక్రమంగా టపాసుల తయారీ కేంద్రాలు వుంటే వారి వివరాలను పోలీసులకు అందించాలని ఆయన ప్రజలను కోరారు. టపాసుల దుకాణాలు వారికి కేటాయించిన స్థలాల్లోనే దుకాణాలు నిర్వహించుకోవాలని దుకాణాల వద్ద అగ్ని నిరోధక పరికరాలు, ఇసుక,నీరు వంటివి ఏర్పాటు చేయాలన్నారు. దుకాణాల వద్ద ద్విచక్ర వాహనాలు వుండరాదని తెలిపారు. దుకాణాల వద్ద తప్పని సరిగా సిసీ కెమరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. అలాగే పట్టణంలోని దుకాణదారులందరూ తప్పని సరిగా వారి దుకాణాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. నిబందనలు పాటించని టపాసుల దుకాణదారులపై కేసులు నమెదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

## నకిలీ మద్యం పై సిబిఐ విచారణ జరిపించాలి



**వెంకటాచలం, అక్టోబరు 13, ప్రభాతవార్త:** నకిలీ మద్యం కుంభకోణం పై సిబిఐ చేత విచారణ జరిపించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వెంకటాచలంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. మాజి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మాజి శాసన సభ్యులు కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం వెంకటాచలం లోని సర్వేపల్లి రోడ్డు వద్ద నుంచి సర్వేపల్లి నియోజకవర్గంలోని ఐదు మండలాల మండల కన్వీనర్లు నాయకులు ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి తాసిల్దార్ కార్యాలయంలో డిటి విజయ్ కి నకిలీ మద్యం కుంభకోణం పై వినతి పత్రం అందజేశారు.అనంతరం తాసిల్దార్ కార్యాలయం వద్ద జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు ఎం.వెంకటశేషయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో గ్రామాల్లో ఎక్కడ చూసినా విచ్చలవిడిగా బెల్టు షాపులు నడుపుతున్నారు. రాత్రి పగలు తేడా లేకుండా, 24 గంటలు బెల్టు షాపుల ద్వారా మద్యం అమ్మకాలు నిర్వహిస్తున్నారు.ప్రజల ప్రాణాలను సైతం లెక్కచేయకుండా, ఆదాయమే లక్ష్యంగా, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మద్యం పాలసీని తీసుకుని వచ్చింది.నకిలీ మద్యం కారణంగా ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుంది. బెల్టు షాపుల్లో నకిలీ మద్యం అమ్మకాలు జరుపుతూ, కూటమి నేతలు భారీ దోపిడీకి పాల్పడుతున్నారు ఆరోపించారు.కూటమి నేతలే నకిలీ మద్యం తయారీలో సూత్రధారులుగా, పాత్రధారులుగా ఉన్నారు. ప్రజల ప్రాణాలు తీస్తున్న నకిలీ మద్యం కుంభకోణంపై ప్రభుత్వం పారదర్శకంగా విచారణ చేపట్టాలి. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మోహన్ నాయుడు ఉప ఎంపిపీ కనపూరు కోదండ రామిరెడ్డి దాసరి భాస్కర్ గౌడ్ ఎంపిపీలు నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కర్రతుమ్మ చెట్లు కొట్టుకునేందుకు వేలంపాట



**వింజమూరు, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** వింజమూరులోని ఎర్రబల్లిపాలెం చెరువు పాతూరు చెరువుల్లో ఉన్న కర్రతుమ్మ చెట్లను కొట్టుకునేందుకు ఇరిగేషన్ శాఖ అధికారులు వేలంపాటు నిర్వహిస్తున్నట్లు ఇరిగేషన్ ఏఈ మహేంద్ర తెలిపారు. వేలం పాటలో పాల్గొనేందుకు ముందుగా పది వేల రూపాయలు ధరావత్తు చెల్లించాలన్నారు. ఆ విధంగా చెల్లించిన వారు పాటలో పాల్గొనవచ్చు అన్నారు. ఈనెల 17వ తేదీన స్థానిక ఇరిగేషన్ కార్యాలయంలో ఈ వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## రెండు రోజుల పాటు శిక్షణా కార్యక్రమం



**నెల్లూరు అగ్రికల్చర్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** నెల్లూరు రూరల్ మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నేడు, రేపు అనగా మంగళ, బుధవారాలు రెండు రోజుల పాటు పంచాయతీ సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎంపీడీవో ఎంవీ రమణమ్మ తెలిపారు. సోమవారం ఆమె తన కార్యాలయంలో మాట్లాడుతూ పంచాయతీలు సొంత ఆర్థిక వనరులను ఎలా సమకూర్చుకోవాలి, ఆ వనరులను ఎలా విస్తరించుకోవాలి, నిబంధనల ప్రకారం పంచాయతీల అభివృద్ధికి ఎలా ఖర్చు చేయాలి అనే అంశాలపై రెండు రోజుల పాటు ప్రభుత్వ ఆదేశానుసారం శిక్షణ కార్యక్రమం నిర్వహించతలపెట్టామని వెల్లడించారు. రూరల్ మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

## నేడు సర్పంచ్‌లు, కార్యదర్శులకు శిక్షణ



**కోవూరు, అక్టోబరు 13 ప్రభాతవార్త :** కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం సర్పంచ్‌లకు, పంచాయతీ కార్యదర్శులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శ్రీహరిరెడ్డి తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమాలకు మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు హాజరై ఈ శిక్షణా కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలన్నారు.

## గార్డెన్ వరల్డ్ ఆధ్వర్యంలో నర్సరీ డీలర్ల ఆత్మీయ సమావేశం



**నెల్లూరు అగ్రికల్చర్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** నెల్లూరు నగరంలోని పొట్టేపాలెంలో గార్డెన్ వరల్డ్ ఆధ్వర్యంలో నర్సరీ డీలర్ల ఆత్మీయ సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గార్డెన్స్ నీడ్ మేనేజింగ్ డైరక్టర్ ఆర్.గౌతమ్ మల్హోత్రా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాతావరణాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు. చెట్టు లేకపోతే మానవాళి మనుగడ ఉండదని, ఆక్సిజన్ సిలిండర్లు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి వస్తుందని ప్రతి ఒక్కరు తమకు గుర్తుండిపోయే రోజుల్లో మొక్కలు నాటాలని ఆకాంక్షించారు. ఆక్సిజన్‌ను విడుదల చేసే బోన్ సై మొక్కలు పర్యావరణానికి ఎంతో మేలు చేకూరుస్తాయని వీటిని ప్రతి ఒక్కరూ నాటాలన్నారు. నర్సరీ యజమానులు ప్రజలకు అందుబాటు ధరల్లో మొక్కలను అందించాలని సూచించారు. ప్రతి నర్సరీ యజమాని సమాజ హితం కోసం కొన్ని మొక్కలను ఉచితంగా అందజేయాలని కోరారు. గార్డెన్ వరల్డ్‌లో మంచి నర్సరీని స్థాపించిన జెట్టి నవీన్ కుమార్‌రెడ్డిని అభినందించారు. ఆత్మీయ సమావేశం సందర్భంగా పలువురు నర్సరీ యజమానులను జెట్టి నవీన్ రెడ్డి సన్మానించి మెమోంటోలు అందజేశారు. స్టెప్ అప్ అధినేత నేలకుర్తి రమణ ఆధ్వర్యంలో ఈవెంట్‌ను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో గార్డెన్ నీడ్ జనరల్ మేనేజర్ పవన్ కుమార్, రవి గార్డెన్స్ బాపట్ల అధినేత జి.రవీంద్ర, సంజీవరెడ్డి, ప్రకృతి ప్రేమికుడు భాస్కర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మొగళ్ళపల్లి సత్రం ఆస్తులను ఆధునిక నిర్మాణాలతో వినియోగంలోకి తీసుకురావాలి



**నెల్లూరు అగ్రికల్చర్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** మొగళ్ళపల్లి వెంకట సుబ్బయ్య శ్రేష్టికి చెందిన మొగళ్లపల్లి సత్రం ఆస్తులను వినియోగంలోకి తీసుకురావాలని బీజేపీ నేత మొదతల రమేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిపాలనాధికారి శ్రీలతకు ఆయన సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మిదతల రమేష్ మాట్లాడుతూ మొగళ్లపల్లి సత్రం ఆస్తులు 100 కోట్ల రూపాయల విలువ చేస్తాయని వెల్లడించారు. నెల్లూరు నగరం నడిబొడ్డులో సేవా కార్యక్రమాల కోసం ఆయన ఇచ్చిన ఆస్తులు నిరూపయోగంగా ఉండడం బాధ కలిగిస్తుందన్నారు. ఆ స్థలంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నూతనంగా భవనాలు నిర్మించాలని రమేష్ విజ్ఞప్తి చేశారు. అలాగే ఈ నిర్మాణాల వలన దేవాదాయ ధర్మాదాయ శాఖకు ఆదాయం వచ్చేలా రూపకల్పన చేయాలని రమేష్ వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో నరాల సుబ్బారెడ్డి, కంచర్ల నారాయణ యాదవ్, బుధవరపు బాలాజీ, కళ్ళు భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## నానో యూరియాపై రైతులకు అవగాహన



**వింజమూరు, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** వింజమూరు సొసైటీ ద్వారా నానో యూరియా లిక్విడ్‌పై రైతులకు అవగాహన కల్పించినట్లు సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ తెలిపారు. ప్రస్తుతం రైతులకు యూరియా కొరత ఉన్నందున దాని ప్రత్యామ్నాయంగా నానో యూరియా లిక్విడ్ ఎకరాకు అర లీటరు వంతున వాడుకున్నట్లయితే పైరు ఏపుగా పెరుగుతుందని యూరియాతో సమానంగా ఉంటుందని తెలిపారు. కావున రైతులు యూరియాకు ప్రత్యామ్నాయంగా ఈ లిక్విడ్‌ను వాడుకోవాలని తెలిపారు. ఒక్కో బాటిల్ ధర సుమారు రెండు వందల రూపాయలు ఉందని, దీని ద్వారా కొరతను సులభంగా అధిగమించవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాములపాటి మాల్యాద్రి, సొసైటీ సిబ్బంది, శ్రీనివాసరెడ్డి, మణిరత్నం తదితరులు ఉన్నారు.

## పంచాయతీ కార్యదర్శికి ఘన సన్మానం



**వింజమూరు, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** వింజమూరు పంచాయతీ స్వచ్ఛతాహి భారత్ కార్యక్రమంలో ప్రకటించిన స్వచ్ఛ పంచాయతీలో వింజమూరు పంచాయతీ ఎంపికైన విషయం తెలిసిందే కాగా ఆ సందర్భాన్ని పురస్కరించుకుని సోమవారం ఉపాధ్యాయ సంఘ సభ్యులు ఈవో కే.రామారావును శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వింజమూరు పంచాయతీ అభివృద్ధి పరంగా స్వచ్ఛతపరంగా ముందంజలో ఉందని భవిష్యత్తులో కూడా ఇదే పంథాలను అనుసరించాల్సిందిగా వారు కోరారు. భవిష్యత్తులో మరెన్నో అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు.

## అగ్ని ప్రమాద బాధితులకు నిత్య అవసర సరుకులు పంపిణీ ఐ టి డి ఏ ఏపీఓ అడ్మిన్ కృష్ణ



**కొడవలూరు, అక్టోబర్ 13 ప్రభాత వార్త :** మండలం నార్త్ రాజుపాలెం పంచాయతీ వినాయక కాలనీలో రెండు రోజుల క్రితం గిరిజన పూరి గుడిసెలు అగ్ని ప్రమాదానికి దగ్గమైనాయని ఐ టి డి ఏ పి ఓ మల్లికార్జున్ రెడ్డి ఆదేశాల మేరకు ఘటనా స్థలాన్ని ఏపీవో దేవరకొండ కృష్ణ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులకు ఐ టి డి ఏ ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలందించడం జరుగుతుందని వెల్లడించారు. అగ్ని ప్రమాదానికి గురైన గిరిజనుల పట్ల కోవూరు ఎమ్మెల్యే సహాయ సహకారం చేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ కాలనీలో నివాసం ఉంటున్న వారందరికీ ఐ టి డి ఏ ద్వారా ఆధార్ కార్డులు, పెన్షన్లు ఇప్పించడంతోపాటు పిల్లలకు చదువుల పట్ల సంబంధిత అధికారులకు తెలియజేయడం జరుగుతుందన్నారు. అనంతరం అగ్ని ప్రమాదానికి గురైన నాలుగు కుటుంబాలకు రెండు నెలలకు సరిపడే నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఓ శ్రీనివాసులు, దాసరి పోలయ్య పాల్గొన్నారు.

## చల్ల యానాదులకు ఆర్థిక సహాయం



**కొడవలూరు,అక్టోబర్ 13 ప్రభాతవార్త:** మండలంలోని నార్త్ రాజుపాలెం వినాయక గిరిజన కాలనీలో నివాసం ఉంటున్న చల్లా గిరిజనుల 4ఇల్లు షార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా కాలిపోవడం జరిగిందని యానాదుల హెల్త్ ఎడ్యుకేషన్ ట్రస్టు కార్యదర్శి పొట్లూరి శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కట్టుబట్టలతో వీధిన పడ్డ కుటుంబాలను యానాదుల హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ ట్రస్టు వారు అందించిన ఆర్థిక సహాయంతో బిజెపి నెల్లూరు జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మురళీకృష్ణ, ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు ద్వారా చల్లా గిరిజనులకు వంటకు అవసరమయ్యే వంట పాత్రలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దాసరి శరవణ, ఏలూరు బుజ్జయ్య పాల్గొన్నారు.

## సంగంలో లైసెన్స్ టపాసుల దుఖాణాలు పరిశీలించిన ఎస్ఐ రాజేష్



**సంగం అక్టోబర్ 13 ప్రభాతవార్త :** సంగంలో లైసెన్స్ కలిగిన క్రాకర్స్ యజమానుల దుఖాణాలను ఎస్ఐ రాజేష్ పరిశీలించారు.జనవాసాల మద్య క్రాకర్స్ నిల్వ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. క్రాకర్స్ దుకాణాలు ఏర్పాటు చేసేవారు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని తెలిపారు. క్రాకర్స్ దుకాణదారులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని అన్నారు.

## కర్నూలు జీఎస్టీ ఉత్సవ సభకు జోరుగా ఏర్పాట్లు



**నెల్లూరు రూరల్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** ఈ నెల 16వ తేదీన కర్నూలులో జరగబోయే జీఎస్టీ ఉత్సవ సభ విజయ వంతంగా నిర్వహి ంచేందుకు సన్నాహకాలు ఊపందుకున్నాయి. సభఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు రాష్ట్ర తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడుపల్లా శ్రీనివాసరావు,రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి, కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, రాష్ట్ర మారిటైమ్ చైర్మన్ దామచర్ల సత్యలతో కలిసి టిడిపి నాయకుడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సభ ప్రాంగణాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా నేతలు వేదిక నిర్మాణం, ప్రజల కూర్చునే ఏర్పాట్లు, రాకపోకల సౌకర్యాలు, పార్కింగ్, నీటి సరఫరా, భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. సభకు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చే అవకాశం ఉన్నందున అన్ని విభాగాల సమన్వయంతో పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులు మరియు నిర్వాహకులకు సూచించారు. కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ జీఎస్టీ ఉత్సవ సభ రాష్ట్ర అభివృద్ధి దిశగా తెలుగుదేశం పార్టీ చేపడుతున్న సంస్కరణలకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈ సభ ద్వారా కొత్త దిశా నిర్దేశం అందజేస్తామని తెలిపారు.సభ స్థలంలో వేదిక పనులు తుది దశలో ఉండగా, భారీగా బహిరంగ సభకు హాజరుకానున్న ప్రజల రాకపోకలు సాఫీగా సాగేందుకు పోలీసులు, మునిసిపల్ అధికారులు పర్యవేక్షణ చేపట్టారు. సభను చారిత్రాత్మకంగా మార్చేందుకు పార్టీ శ్రేణులు కృషి చేస్తున్నారు.

## నూతన ఉపాధ్యాయులకు ఎస్ ఆర్‌లు అందజేసిన ఎంఇఒ



**మర్రిపాడు , అక్టోబరు13,ప్రభాతవార్త :** డియస్సీ 2025ద్వారా నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులకు యుటిఎఫ్ మండల శాఖ మర్రిపాడు మండల సోమవారం విద్యాశాఖ అధికారి తిరుపతయ్య చేతలు మీదుగా ఎస్ఆర్‌లు అందజేసి ఘనస్వాగతం పలికారు. యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.విజయ భాస్కర్‌రెడ్డి, కె.సుధాకర్‌లు నూతన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి హెచ్.మోహన్‌ప్రసాద్ మాట్లాడుతూ నూతన ఉపాధ్యాయులు ఉత్తమ విద్యాబోధనను విద్యార్థులకు అందించి ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించాలన్నారు.ఈకార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు జివిఎస్‌సాంబశివారెడ్డి, యు.తిరుపఅలు, టి.వెంగయ్య,ఎన్.సుబ్బరాయుడు, ప్రసాద్ ,షేక్ రఫి,ఎన్.వెంకటేశ్వర్లు, పి.గురుస్వామి, కె.బాలగురవయ్య, పీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మరింత శ్రద్ధ



**నెల్లూరు అగ్రికల్చర్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** నెల్లూరు రూరల్ మండల తహసీల్దార్ కృష్ణ ప్రసాద్, సమస్యల పరిష్కారానికి మరింత ప్రాధాన్యతనిస్తూ, విధి నిర్వహణలో అంకితభావంతో పని చేస్తున్నారు. గతంలో పని చేసిన తహసీల్దార్లకు భిన్నంగా సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికను తన ఛాంబర్లో కాకుండా కార్యాలయంలోని హాల్లోకి మార్చారు. అక్కడ ఫిర్యాదుదారుల కోసం కుర్చీలు కూడా ఏర్పాటు చేసి ప్రజల నుంచి వినతులను స్వీకరిస్తున్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్నారు. ముఖ్యంగా తమ దృష్టికి వచ్చే భూ సమస్యలపై పరిష్కారం మార్గాలను అన్వేషిస్తూ ముందుకెళ్తున్నారు. ప్రజలను ఏ సమస్య మీద వచ్చారు అంటూ అడిగి తెలుసుకుంటూ వారి వారి సమస్యలను సావధానంగా విని పరిష్కారం చూపుతున్నారు. కార్యాలయంలోని సిబ్బందిని కూడా ఉరుకులు పరుగులు పెట్టిస్తూ, సత్వరమే తమ దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారంలో పాలుపంచుకునేలా చూస్తున్నారు. పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలంటూ ఆదేశిస్తున్నారు. ఈ సందర్భంగా కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలు ఎక్కువ సంఖ్యలో వినతి పత్రాలు ఇచ్చేందుకు తరలివచ్చినా, ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రత్యేకంగా కార్యాలయ హాల్లో ప్రజల వినతులను స్వీకరించడం జరుగుతుందన్నారు. మండలంలోని అనేక ప్రాంతాల నుంచి వ్యయ ప్రయాసాలకోర్చి వినతిపత్రాలు సమర్పించేందుకు వచ్చిన ప్రజలకు జవాబుదారీతనంతో పని చేయడమే తన విధానమని చెప్పుకొచ్చారు. మండల పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న రెవెన్యూ సమస్యలను తొలుత తన దృష్టికి తీసుకొచ్చి, తన పరిధికి మించి పరిష్కారం కాని పక్షంలో జిల్లా స్థాయిలో వినతిపత్రాలు అందజేసి పరిష్కరించుకోవాలని ప్రజలకు సూచించారు. ఏది ఏమైనా గత తహసీల్దార్లకు భిన్నంగా ప్రత్యేక శ్రద్ధతో ప్రజల సమస్యలకు పరిష్కార మార్గం చూపడాన్ని మండలంలోని ప్రజలంతా హర్షిస్తున్నారు.

## బాధ్యతలు స్వీకరించిన నూతన టీచర్లు



**సీతారామపురం అక్టోబర్ 13 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నూతనంగా భర్తీ చేసిన ప్రభుత్వ ఉపాధ్యాయులు సోమవారం సీతారామపురం మండలంలోని పలు ఉన్నత పాఠశాలలో బాధ్యతలు తీసుకున్నారు. ఎంఇఒ షేక్ మస్తాన్ వలీ సమక్షంలో బాధ్యతలు తీసుకున్నారు.అనంతరం ఎంఇఒ మాట్లాడుతు మండలంలో మెగా డిఎస్‌సి 2025 ద్వారా 17 మంది టీచర్లు సోమవారం విధులకు హాజరైయ్యారని అన్నారు. అందులో 10 మంది స్కూల్ అసిస్టెంట్స్,6 మంది టిజిటి, ఇద్దరు ఎస్‌జిటిలు ఉన్నారని అన్నారు.దీంతో అన్ని ఉన్నత పాఠశాలలో టీచర్ల కొరత తీరినట్లేనని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. ఉపాధ్యాయ వృత్తి పవిత్ర మైనదని బాధ్యతా యుతంగా విధులు నిర్వహించాలని తెలిపారు.

## లారీ బోల్తా



**దగదర్తి, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** దగదర్తి మండల ప్రాంతమైన మల్లూరు రోడ్డు రైల్వే స్టేషన్ సమీపంలో జాతీయ రహదారి కావలి నుండి నెల్లూరు వైపు వెళ్తున్న మినీ లారీ అల్లూరు రోడ్డు రైల్వే వంతెన సమీపంలో మార్జిన్‌లో ఏర్పాటు చేసిన రాళ్ళను ఢీకొని బోల్తా పడింది. ఈ ఘటనలో ఎవరికి గాయాలు కాలేదు. అదే కాసేపటి తర్వాత మరో లారీ ఇదే ప్రాంతంలో మార్జిన్‌లను ఢీకొని డివైడర్‌పైకి దూసుకెళ్లింది. తరచూ ఈ జాతీయ రహదారిపై అనేక ప్రమాదాలు చోటుచేసుకుకుని ఉన్నాయి. జాతీయ రహదారి అధికారులు ఈ ప్రాంతంలో వరుస ప్రమాదాలు చోటు చేసుకుంటున్నా ఎటువంటి ప్రమాద హెచ్చరికలు, సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం లేదు. సంబంధిత అధికారులు పట్టించుకొని ప్రమాదహెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయాలని వాహనదారులు, ప్రయాణికులు కోరుతున్నారు.

## హిందూ స్మశాన స్థలంలో చర్చి నిర్మాణాన్ని తొలగించండి



**నెల్లూరు అగ్రికల్చర్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** నెల్లూరులోని బోడి గాడి తోటలో స్మశానానికి వెళ్లే రోడ్డును ఆక్రమించి క్రైస్తవ ప్రార్థనా మందిరాన్ని నిర్మించి అక్కడ మతమార్పిడులకు ప్రయత్నాలు సాగిస్తూ స్థానిక ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న చర్చి నిర్వాహకుడు, పెద్ద వెంకయ్యపై చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అర్బన్ తహసీల్దార్ షఫీ మాలికను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బోడి గాడి తోట స్థానికులు, నాగుల బాలాజీ శంకరయ్య, ఝాన్సీ, దివ్య, రమణమ్మ తదితరులు మాట్లాడుతూ గత రెండేళ్ల క్రితం బోడి గాడి తోట స్మశానానికి వెళ్లే రోడ్డును ఆక్రమించి క్రైస్తవ మతస్థుడైన పెద్ద వెంకయ్య ప్రార్థనా మందిరాన్ని నిర్మించారని, నేడు ఆ మందిరంలో హిందువులను క్రైస్తవులుగా మార్చే ప్రయత్నాలు సాగిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. పెన్నా నదిలోకి వెళ్లే రోడ్డును ఆక్రమించినా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. శుక్రవారం, ఆదివారాల్లో ఈ ప్రార్థన మందిరానికి గూడూరు పరిసర ప్రాంతాల నుంచి పాస్టర్లను తీసుకువచ్చి, విపరీతమైన సౌండ్ పొల్యూషన్‌తో ప్రార్థనా గీతాలను మైక్ సెట్ల ద్వారా వినిపిస్తూ కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నారని వాపోయారు. ఇదేమనీ ప్రశ్నించిన తమను చంపుతామని బెదిరిస్తున్నారని ఆరోపించారు. గతంలో క్రైస్తవ మతస్తుడైన చర్చి నిర్వాహకుడు పెద్ద వెంకయ్యపై టూ టౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. దీంతో ఆర్డీఓ ఎన్ఎస్ అనూషను కలిసి పరిస్థితిని వివరించామని చెప్పారు. దీనిపై స్పందించిన ఆర్డీఓ అర్బన్ ఎమ్మార్వో షఫీ మాలిక్‌కు తమ సమస్యను అప్పజెప్పారని తెలియజేశారు. ఆదివారం రాత్రి కొంత మంది పాస్టర్లను మాపైకి ఉసిగొల్పి చంపుతామని బెదిరిస్తూ దౌర్జన్యానికి పాల్పడ్డారని వెల్లడించారు. రోడ్డు స్థలాన్ని ఆక్రమించి, చర్చి నిర్మాణం చేపట్టి దౌర్జన్యాలకు పాల్పడుతున్న పెద్ద వెంకయ్యపై చర్యలు చేపట్టి చర్చి నిర్మాణాన్ని తొలగించాలని వారు కోరుతున్నారు.

## ఉపాధ్యాయులు విధుల్లో చేరిక



**వరికుంటపాడు, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** 2025 డీఎస్సీలో ఉపాధ్యాయులుగా ఎంపికైన వారు ఎంఈఓలు గుత్తి కొండయ్య, రమణయ్యలకు నియామక పత్రాలు అందజేసి పాఠశాలలో బాధ్యతలు స్వీకరించారు. వరికుంటపాడు మండలానికి 24 మంది కొత్త టీచర్లు కేటాయించగా 16 మంది హైస్కూల్‌కు, 8 మంది మండల పరిషత్ స్కూల్‌కి వచ్చారని, అందులో 14 మంది ఉపాధ్యాయులు, 10 మంది మహిళా ఉపాధ్యాయులు వివిధ పాఠశాలల్లో విధుల్లో చేరారు. నూతన ఉపాధ్యాయులు రాకతో కొంత మేర మండలంలో ఉపాధ్యాయుల కొరత తీరింది. నూతన ఉపాధ్యాయులు యూటీఎఫ్ సభ్యత్వం పొందారు.

## గిరిజనులను ప్రభుత్వ అదుకోవాలి : పొట్లూరి శ్రీనివాసులు



**కొడవలూరు, అక్టోబర్ 13 ప్రభాతవార్త :** మండలంలోని నార్త్ రాజుపాలెం లో 11వ తేదీన జరిగిన అగ్ని ప్రమాదంలో చల్లా గిరిజనుల నాలుగు పూరి గుడిసెలు కాలి బూడిదైనాయి ఆ కుటుంబాలు కట్టుబట్టలతో వీధిన పడ్డాయి కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గిరిజన బాధితులను ఆదుకోవడం జరిగిందని బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పొట్లూరి శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం జరిగిన ప్రజా వేదిక పరిష్కార కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం కు చేరుకుని తహసిల్దార్ కె. స్పూర్తి రెడ్డికి వినతి పత్రం అందజేసి మాట్లాడారు. అగ్ని ప్రమాదానికి గురైన బాధ్యతలకు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం చేయవలసిందిగా తెలిపార్ను, అదేవిధంగా రాజుపాలెం కాలువ గట్టుమీద నేషనల్ హైవే పరమట భాగంలో 24 కుటుంబాలు పూరి గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారు. ఆ గిరిజనులకు కూడా ఇళ్ల స్థలాలు ఏర్పాటు చేసి పక్కా గృహాలు నిర్మించాలని కోరారు. యల్లాయపాలెం పంచాయతీలోని తెల్ల మెట్ట గిరిజన కాలనీలో 36 కుటుంబాలు చల్లాయనాధులు ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకుని జీవిస్తున్నారు. వారిలో 20 మందికి ఇంటి నివేశ స్థల సర్టిఫికెట్ ఇచ్చారు. మిగిలిన వారికి కూడా సర్టిఫికెట్లు ఇవ్వాల్సిందిగా తెలిపారు. స్పందించిన తహసిల్దార్ మాట్లాడుతూ పై అధికారులకు తెలియపరచి సమస్యను పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాసరి పోలయ్య, జగడాల మురళీకృష్ణ పాల్గొన్నారు.


RAMIREDDY SUBBARAMI REDDY ENGINEERING COLLEGE
(AUTONOMOUS)
(Accredited by NAAC with "A" Grade, Approved by AICTE, Permitted by Govt. of A.P. & Affiliated to JNTU Anantapur)
N.H.-16, Kadanuthala (V), Bogole (M), Kavali-524142, SPS Nellore (Dt.)
Non-minority Institution :: Ph: 08626-297655, Mobile: 9640832229, 9948189711
EAPCET Code: RSRN Website: www.rsrec.edu.in
EAPCET-2025 - B.TECH–CATEGORY-A-SPOTADDMISSIONS
A few left over/not reported / dropout vacant seats in I B.Tech. (CIVIL / CSE /ECE/EEE/AI & DS) Courses are available under EAPCET-2025 for Institutional Spot Admissions. Spot Admissions will be conducted for the vacant seats on 16-10-2025 (Thrusday) at 10.00 A.M. in the College premises. Candidates who have not taken admission in any college so far are eligible for spot admissions. Admissions will be made as per the guidelines of Convener, APEAPCET-2025.
Candidates admitted under Spot Admissions are not eligible for Fee Reiumbursement.
For Admission details Contact: 9948189711
Date: 13-10-2025 Sd/- Principal


## రైలులో నుంచి జారిపడి యువకుడు మృతి



**బిట్రగుంట అక్టోబర్ 13 ప్రభాతవార్త :** కావలి ప్రభుత్వ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో కావలి ఎస్ విపిఎం ఆర్ఎస్ ల మధ్యకే ఎంఎం. 222 / 1315 పోస్టుల మధ్య ఎగువలైన్లో సోమవారం వెళుతున్న ఎర్నాకులం ఎక్స్ప్రెస్ నుండి సుమారు 20 నుంచి 25 సంవత్సరముల వయస్సు కలిగిన మగ వ్యక్తి జారిపడినట్లు రైల్వే పోలీస్ లు తెలిపారు. జారిపడిన యువకుడికి తీవ్ర రక్తగాయములు కలగడంతో కీమెన్ గమనించి 108 అంబులెన్స్ ద్వార కావలి గవర్నమెంట్ హాస్పిటల్ కు పంపించే క్రమంలో మార్గమధ్యలో చనిపోయినట్లుగా తెలియడం అయినది. సదరు వ్యక్తి తెల్లని నిండు చేతుల చొక్కా పై పూల డిజైన్ కలదు మరియు సిమెంట్ కలర్ ప్యాంటు ధరించి ఉన్నాడు సదరు వ్యక్తి వద్ద చీరాల నుండి ఈపురుపాలెం వెళ్ళు బస్సు టికెట్ మరియు వి సినిమాస్ అను థియేటర్లో సినిమా టికెట్ లభించినది. ఇవి తప్ప మరి ఎ ఇతర ఆధారములు లభించలేదు. కావున పైన మృతి చెందిన వ్యక్తి యొక్క ఆచూకీ తెలిసినవారు కావలి రైల్వే ఎస్సై కే . వెంకట్రావు ను సంప్రదించాలని రైల్వే పోలీస్ లు పేర్కొన్నారు

## నేడు ప్రజావేదిక బహిరంగ సభ



**వింజమూరు, అక్టోబర్ 13, ప్రభాతవార్త** వింజమూరులోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మంగళవారం మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ప్రజా వేదిక బహిరంగ సభ నిర్వహించబడుతుందని ఎంపీడీవో కె.శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా 2024 ఏప్రిల్ 1వ తేదీ నుండి 2025 మార్చి 31వ తేదీ వరకు గ్రామాలలో జరిగిన పనులపై తనిఖీలు నిర్వహించి ఈ ప్రజా వేదికను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. పంచాయతీ రాజ్ హౌసింగ్ వెలుగు పశు సంవర్ధకశాఖ అటవీ శాఖ తదితర సమన్వయశాఖల ద్వారా చేపట్టిన పనులపై పబ్లిక్ హియరింగ్ నిర్వహించబడుతుందన్నారు. కావున జడ్పీటీసీ సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు, గ్రామ సర్పంచ్‌లు, కార్యదర్శులు, సంబంధిత శాఖల అధికారులు హాజరు కావాలని ఆయన కోరారు.

## చికెన్ దుకాణాల తొలగింపు



**వింజమూరు, అక్టోబర్ 13, ప్రభాతవార్త** వింజమూరు బంగ్లా సెంటర్ నందు శ్రీ అభయాంజనేయస్వామి ఆలయం సమీపంలో ఇరిగేషన్ స్థలంలో ఏర్పాటు చేసి యున్న చికెన్ దుకాణాలను ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఇరిగేషన్ ఏఈ మహేంద్ర ఆధ్వర్యంలో తెలుగుదేశం మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్‌లు ఆ ప్రాంతానికి విచ్చేసి దుకాణాలు నిర్వహించుకుంటున్న వారితో మాట్లాడి ఇక్కడ దుకాణాలు ఏర్పాటు చేసుకున్న వారందరికి ప్రత్యామ్నాయంగా మరో చోట స్థలాలు చూపించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేసే ప్రయత్నం చేస్తామని తెలిపారు. ప్రభుత్వం హైవే రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో దుకాణాలను తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడింది తప్ప ఎవరికి అన్యాయం చేయాలని ఆలోచన లేదన్నారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఇక్కడ దుకాణాలు కోల్పోయిన వారికి మరో చోట ప్రభుత్వ స్థలం చూసి వారు దుకాణాలు ఏర్పాటు చేసుకునే విధంగా ఎమ్మెల్యే సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు. దాంతో దుకాణదారులు స్వచ్ఛందంగా తమ దుకాణాలు తొలగించుకునేందుకు ముందుకు వచ్చారు. దుకాణ యజమానులు తదితరులు ఉన్నారు.

## భారత ప్రధాన న్యాయమూర్తిపై బూటు విసిరి అవమానించడం దారుణం



**కావలి, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎస్ ఆర్ గవాయ్ పై బూటు విసిరి అవమానించడం దారుణం అని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు. గ్రీవెన్స్‌డే సందర్భంగా సోమవారం దళితులు నిరసన తెలియచేసి కావలి ఆర్‌డిఓ సన్నీ వంశీకృష్ణకుకి వినతిపత్రం అందచేసారు. అనంతరం ఎస్. మల్లి మాట్లాడారు భారత ప్రధాన న్యాయమూర్తి ఎస్ఆర్ గవాయ్ ఈనెల 6వ తేదీన సుప్రీం కోర్టున విచారణ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తిపై రాకేష్ శర్మ అనే న్యాయవాది తనకు అనుకూలంగా తీర్పు ఇవ్వలేదని ప్రధాన న్యాయమూర్తిపై బూటుతో దాడి చేయడం అమానుషమైన చర్య అని పేర్కొన్నారు. దేశంలోని 145కోట్ల మంది ప్రజలను, న్యాయవ్యవస్థను అవమానించడమే నన్నారు. రాకేష్ శర్మపై కఠినమైన చర్య తీసుకొని న్యాయవ్యవస్థతో ముడిపెట్టకుండా సాగతీత కార్యక్రమాలు చేయకుండా శిక్షించాలన్నారు. లేకుంటే భారత న్యాయమూర్తులకు కూడా రక్షణ లేదని ప్రజలు భావించాల్సి ఉందన్నారు. దళిత్కుడైన ఎస్ఆర్ గవాయిపై దాడిని అందరు ఖండిరచాలని తెలిపారు జూన్‌లో ముంబాయిలో ఒక పద్ధతి ప్రకారం ప్రోటోకాల్ పాటించకుండా ప్రధాన న్యాయమూర్తి వెంట ఎస్‌పి,కలెక్టర్ రాకపోవడం ఎవరు కూడా ఆయన వెంట రాకుండా తన స్వంత రాష్ట్రంలో అవమానించారని తెలిపారు. దళిత అధికారులను నరేంద్రమోదీ ప్రభుత్వం అవమానిస్తుఉందన్నారు. ఇది 40కోట్లమంది దళితులను అవమానించడమే కాబట్టి దాడి చేసిన రాకేష్ శర్మను తక్షణమే అరెస్టు చేసి తీహార్ క్జైలులో పెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జరుగుమల్లి విజయరత్నం, నెల్లూరు కొండమ్మ, వాసు, లక్ష్మి నర్సు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ బాలికా దినోత్సవం పై అవగాహన సదస్సు



**కావలి, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** కావలి ముసునూరు కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయం నందు బాలికలకు అంతర్జాతీయ బాలికా దినోత్సవం పై అవగాహన సదస్సును సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి నెల్లూరు జిల్లా సమాచార విస్తరణాధికారి కార్యాలయం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ వి. సుజాత ఆదేశాల మేరకు జలదంకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారిగా పని చేస్తున్న నున్న హరిప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు సేవ్ ది గర్ల్ చైల్డ్, గర్భస్థ పిండలింగ నిర్ధారణ, బేటి బచావో,బేటి పడావో అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. బాల్య వివాహాలు, ముందస్తు లింగ పరీక్షలు చట్టరీత్యా నేరమని వారికి లక్ష రూపాయలు జరిమానా ఐదు సంవత్సరాలు జైలు శిక్ష విధించడం జరుగుతుందని తెలియజేశారు. మహిళల వివాహ వయస్సు 18 సంవత్సరాలు పురుషుల వివాహ వయస్సు 21 సంవత్సరంగా చట్టం చెబుతుందని తెలియజేశారు. చిన్న వయసులో వివాహాల వలన ఆర్థికంగా, ఆరోగ్యపరంగా, మానసికంగా, సామాజికంగా నష్టాలు సంభవిస్తాయని తెలియజేశారు. నేటి ఆడపిల్లలే రేపటి అమ్మాయిలు కాబట్టి శ్రద్ధగా చదువుకొని ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం అంతా బాగా విజ్ఞానవంతులై ఆరోగ్యంగా తయారై వారి శక్తి సామర్థ్యాలు పెంపొందుతాయని తెలియజేశారు. తల్లి బిడ్డ ఆరోగ్యమే దేశ ప్రగతికి మూలమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాలయం ప్రిన్సిపాల్ ఎస్.సంధ్యారాణి, వెంగళరావు నగర్ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మహేష్, కావలి సబ్ యూనిట్ అధికారి లక్ష్మీనరసయ్య, కమ్యూనిటీ ఆర్గనైజర్ డి.ప్రసాద్,ఆరోగ్య కార్యకర్త ఎస్ డి.షహిదా, ఏఎన్ఎం కె.ప్రమీల, హెల్త్ అసిస్టెంట్ రమణయ్య, ఆశా కార్యకర్త వాణి తదితరులు పాల్గొన్నారు.

## వేగూరులో నేడు రీ సర్వే గ్రామ సభ



కోవూరు, అక్టోబరు 13 ప్రభాతవార్త : కోవూరు మండలం వేగూరు గ్రామంలో రీ సర్వే పూర్తి అయిందని, దీనికి సంబంధించి వేగూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో మధ్యాహ్నం మూడు గంటలకు గ్రామ సభ నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య తెలిపారు. ఈ మేరకు సోమవారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ రీ సర్వేకు సంబంధించి ఇప్పటికే మండల కార్యాలయంలోనూ వేగూరు గ్రామ సచివాలయంలోనూ డ్రాఫ్ట్ ల్యాండ్ రిజిస్టర్ ప్రచురించడం జరిగిందన్నారు. దీనికి సంబంధించి నిర్వహించే ఈ గ్రామ సభకు రైతులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.

## ప్రకృతి వ్యవసాయ పంటలు ఆరోగ్యం తహశీల్దార్



**కొడవలూరు, అక్టోబర్ 13 ప్రభాతవార్త :** ప్రజలు ప్రకృతి వ్యవసాయంతో పండిన పంటలను తింటే ఆరోగ్యంగా ఉంటారని తహసిల్దార్ కె.స్పూర్తి రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో పకృతి వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శన కార్యక్రమం ఏ పిసిఎన్ఎఫ్ జిల్లా అడిషనల్ డిపిఎం మునిరత్నం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండేళ్ల నుండి ఈ పకృతి వ్యవసాయం ప్రదర్శన తద్వారా ప్రభుత్వ కార్యాలయంలో రైతుల వద్ద నుండి వినియోగదారులకు అమ్మడం జరుగుతుందన్నారు. పకృతితో పడిన పంటలు ఆరోగ్యంగా, క్యాన్సర్ , షుగర్, బిపి, మహిళలకు మంచి ఆహారమని వెల్లడించారు. పురుగుమందులతో పండించిన పంటల వలన వాటిని తినడంతో ఎన్నో అనారోగ్య సమస్యలు ప్రజలు ఎదుర్కొంటున్నారు. కొడవలూరు మండలంలో వెంకన్న పురం, గుండాలమ్మపాలెం, పద్మనాభ సత్రం, తలమంచి, బసవాయపాలెం గ్రామాలలో పకృతి పంటలు పండించి ప్రజలకు పకృతి ప్రదర్శన ద్వారా అందించడం జరుగుతుందన్నారు. అనంతరం తహసిల్దార్ స్పూర్తి రెడ్డి చేతుల మీదుగా వినియోగదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎఫ్ మల్లికార్జున్, మండలం యూనిట్ ఇన్చార్జి కవితా రాణి, చిన్నయ్య విడవలూరు మండలం ఎం టి.బావ జాన్, ఐ సి ఆర్ పి లు ఏలూరు రాంప్రసాద్, అనూష, చిన్నకాసంబి, పాశం రవీంద్ర కాళిదేవ్ కుమార్ ,నూనె కొండయ్య పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి అనుచరుడు మృతి



**బిట్రగుంట అక్టోబర్ 13 ప్రభాతవార్త:** బోగోలు మండలం ముంగమూరు క్రాస్ రోడ్ సమీపంలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డుప్రమాదంలో మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధనరెడ్డి ముఖ్య అనుచరుడు పాలవెల్లి. పద్మనాభరెడ్డి (59) మృతిచెందారు. కావలి నార్త్ జనతాపేటకు చెందిన పద్మనాభరెడ్డి తమ నేత విష్ణువర్ధనరెడ్డి అల్లూరుకు వచ్చి ఉన్నాడని తెలుసుకొని ఆయనను కలిసేందుకు మోటార్సైకిల్ పైన కావలి నుండి బయలుదేరి మార్గమధ్యంలో పెట్రోల్ పట్టించుకునేందుకు రోడ్డు క్రాస్ చేస్తున్నప్పుడు కావలి నుండి నెల్లూరు వైపు వెళ్లే కారు వెనుకనుండి మోటార్సైకిల్ ను ఢీకొనడంతో తీవ్రగాయలు అయినాయి. ప్రమాదం జరిగినవెంటనే మెరుగైన చికిత్సకోసం నెల్లూరు లోని ఓప్రైవేట్ వైద్యశాలకు తరలిస్తుండటంతో అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈ సంఘటనతో విష్ణు అనుచరులు తీవ్ర కలత చెందారు. కేసును బిట్రగుంట ఎస్ఐ ప్రభాకర్ దర్యాప్తు చేస్తున్నారు.

## బ్రాహ్మణక్రాక మేజర్‌కాలువ పూడికతీత పనులు ప్రారంభించిన పులిగుంట



**జలదంకి, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** జలదంకి మండలం కావలి కాలువకు అనుబందంగ వున్న బ్రాహ్మణక్రాక మేజర్‌కెనాల్ పూడికతీత పనులను సోమశిల ప్రాజెక్ట్ వైస్ చైర్మన్ పులిగుంట మధుమోహన్‌రెడ్డి సోమవారం ప్రారంబించారు. కాలువ జీరోపాయింట్ వద్ద కొబ్బరికాయ కొట్టి పూజలుచేసిన అనంతరం తాజాగ పనులు ప్రారంభమయ్యాయి.ఈసందర్బంగ మధుమోహన్‌రెడ్డి మాట్లాడుతు ఉదయగిరి ఎంఎల్ఎ కాకర్ల సురేష్ రైతుపక్షపాతి,సోమశిలజలాలు కాలువవెంబటివున్న ప్రతిఎకరాకి అందించాలన్న సంకల్పంతో దీనికి చర్యలుతీసుకున్నారని వెల్లడించాడు.కాలువలో పేరుకుపో యిన పిచ్చిమొక్కలు,ఇతరత్రాలను క్లీన్‌చేసి రూపురేఖ లను మార్చి అద్దంలా సిద్దంచేస్తే నీరు ఎక్కడ ఎలాంటి ఆటంకాలు లేకుండ చివరాయకట్టుకు చేరుకుంటాయని వివరించాడు.ప్రస్తుతం నారుమడుల సీజన్ సమీపిస్తున్న తరుణంలో త్వరలో పనులు పూర్తవుతాయని అన్నాడు.సోమశిల జలాశయంలో పుష్కలంగ నీరు తాండవమాడుతున్న సందర్బంలో సాగునీరు సకాలంలో అందించి రైతుల కళ్ళలో ఆనందశాయలు నింపుతామని వివరించాడు. ఈకార్యక్రమంలో సోమశిల డిఇ శరత్‌కుమార్,ఎఇ నాగార్జునరెడ్డి,సిబిఆర్ చైర్మన్ పూనూరు భాస్కర్‌రెడ్డి,గౌరవరం మేజర్‌బిట్1 అధ్యక్షుడు పులిమి విజయభాస్కర్‌రెడ్డి,బిట్‌టు ఉపాధ్యక్షుడు వింతా సుబ్బారెడ్డి,బ్రాహ్మణక్రాక బిట్3 వేలమూరి పాండురంగారెడ్డి,జలదంకి లేదోటగంగమ్మ చెరువు అధ్యక్షుడు చింతం సుధాకర్‌రెడ్డి,,బ్రాహ్మణక్రాక మేజర్ బిట్1 ఉపాధ్యక్షుడు గణాది మాధవ,జలదంకి పెద్దచెరువు అధ్యక్షుడు గంటా సుబ్బానాయుడు,టంకంవారిపాళెం చెరువు ఉపాధ్యక్షుడు గోను రాములు, గౌరవరం మేజర్ బిట్1 ఉపాధ్యక్షుడు కొమరిగిరి సుబ్బారాయుడు,పులిగుంట మహేందర్‌రెడ్డి, గౌరవరం, బ్రాహ్మణక్రాక మేజర్‌ల టిసిల సభ్యులు,ఏగూరి రఘు,వర్దినేని చిన్నబ్బయ్య,మారుబోయిన నారాయణ,భీమవరపు తిరుపతయ్య తదితర రైతులు పాల్గొన్నారు.

## ప్రజా వేదికలో అర్జీలు: తహశీల్దార్



**కొడవలూరు,అక్టోబర్ 13 ప్రభాతవార్త :** మండల ప్రజలు సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొని అర్జీలు అందజేసినట్లు తహశీల్దార్ స్పూర్తి రెడ్డి పేర్కొన్నారు. రైతులకు సంబంధించి సమస్యలపై అర్జీలు రావడం జరిగింది వాటిని పరిశీలన చేసి పరిష్కారం చేస్తామని వివరించి తెలిపారు. మండల అధికారులు పలు అంశాలను తెలియపరిచి తెలుసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సారంగపాణి, డిఈ డి.వెంకటేశ్వర్లురెడ్డి, ఆర్ ఐ, మండల విద్యాశాఖ అధికారిని వసంతకుమారి, ఏపీఎం కృష్ణవేణి, హౌసింగ్ ఏఈ వంశీకృష్ణ, వీఆర్వోలు పాల్గొన్నారు.

## ఇదే నాణ్యతా ప్రమాణాలను పాటించాలి

**- నిర్వాహకులను అభినందించిన ఎంఈవో**



**కోవూరు, అక్టోబరు 13 ప్రభాతవార్త :** కోవూరు మండలం పెద్ద పడుగుపాడు పంచాయతీ పరిధిలో ప్రాథమికోన్నత పాఠశాలలో జరుగుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని సోమవారం ఎంఈవో రహీమ్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మధ్యాహ్న భోజన పథకాన్ని రుచి చూసి ప్రధానోపాధ్యాయులను ఉపాధ్యాయులను, భోజన పథక నిర్వాహకులను అభినందించారు. ఇదే విధంగా నాణ్యతా ప్రమాణాలతో భోజనం అందించేలా ఏజెన్సీ నిర్వాహకులు తగు చొరవ తీసుకోవాలన్నారు. ప్రభుత్వం అందించిన మెనూను తప్పక అమలు చేయడమే కాకుండా మెనూలో లేని వంటకాలను కూడా అందిస్తున్న మధ్యాహ్న భోజన పథక నిర్వాహకులను ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

## 15న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం



**నెల్లూరు అగ్రికల్చర్, అక్టోబర్ 13, ప్రభాతవార్త** నెల్లూరులోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో 15వ తేదీ బుధవారం ఉదయం 10.30గంటలకు మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నామని ఎంపీడీవో ఎంవీ రమణమ్మ తెలిపారు. సోమవారం ప్రభాతవార్తతో ఆమె మాట్లాడారు. మండల పరిషత్ అధ్యక్షులు మూడిద విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగే నెల్లూరు రూరల్ మండలం పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు మండల స్థాయి అధికారులు సకాలంలో హాజరై సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆమె కోరారు. రూరల్ మండల అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## చేపల గుంటలు వద్దంటూ రైతుల ఆందోళన



**సంగం అక్టోబర్ 13 ప్రభాతవార్త :** సంగం మండలంలోని తరుణవాయి,వంగల్లు గ్రామాలలో చేపల గుంటలు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు జరగుతున్నాయని గుంటలు ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకోవాలని తరుణవాయి,వంగల్లు గ్రామాల రైతులు తహసిల్దారు కార్యాలయం వద్ద ఆందోళన వ్యక్తం చేశారు. తహసిల్దారు సోమ్లానాయక్‌కి వినతి పత్రం అందజేశారు. వంగల్లు నాయకులు పగడాల రఘురామయ్య మాట్లాడుతు చేపల గుంటలు వేసినందు వల్ల వరి సాగు చేసుకునే రైతులంతా తీవ్రంగా నష్టపోతామని రైతులు వాపోయారు. గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి ప్రజల అభిప్రాయాలు తెలుసుకోవాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో తరుణవాయి,వంగల్లు గ్రామాల రైతులు పాల్గోన్నారు.

## బెల్టు షాపులతో ఇబ్బందులు పడుతున్నాం

- మహిళల ఆవేదన





**కోవూరు, అక్టోబరు 13 ప్రభాతవార్త :** ప్రశాంతంగా జీవనం సాగిస్తున్న మా కుటుంబాల్లో బెల్టు షాపులు ఏర్పాటై తమ బతుకులను నాశనం చేస్తు న్నాయంటూ కోవూరు వైసీపీ ఆధ్వర్యంలో మ హిళా ప్రజాప్రతినిధులు, మహిళలు పెద్దఎత్తున పాటూరు రోడ్డులో ర్యాలీ చేస్తూ నినాదాలు చేస్తూ సోమవారం కోవూరు ఎక్సైజ్ సీఐ కిషోర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మహిళా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ మాజీ మంత్రి పీసీసీ సభ్యులు ప్రసన్నకుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ నిరసన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. రోజూ వారీ కూలీలతో కుటుంబం సాగించే వారి పరిస్థితి ఈ బెల్టు షాపుల కారణంగా అధ్వానంగా మారిందన్నారు. గ్రామాల్లో వీధి వీధికి ఏర్పాటైన ఈ బెల్టు షాపుల కారణంగా తమ కుటుంబాల్లో కలహాలు వచ్చి ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రోజూ కూలీ పనులు చేసుకుని తెచ్చుకున్న డబ్బంతా సాయం త్రానికి బెల్టుషాపుల కారణంగా ఆవిరి అయిపోతుందన్నారు. దీంతో కుటుంబ పోషణ భారంగా మారింద న్నారు. ఈ పరిస్థితుల్లో గ్రామాల్లో బెల్టు షాపులు లేకుండా చర్యలు తీసుకోవడమే కాకుండా నకిలీ మద్యం తయారీదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. బెల్టు షాపులు మూసి వేయడమే ఈ సమస్యకు పరిష్కారం అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మహిళా విభాగం ప్రతినిధులు సర్పంచ్‌లు లక్ష్మీకుమారి, ప్రమీలమ్మ, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, మాజీ సర్పంచ్ కె. ఉమా, జ్యోతి, కళ్యాణి, రాజేశ్వరి, పర్వీన్, పెద్ద సంఖ్యలో మహిళలు ఉన్నారు.

## వైద్య కళాశాలల ప్రైవేటీకరణ దారుణం

### - సీబీఐ ఎంక్వైరీ జరిపితే నిజాలు బయటకు వస్తాయి





**కోవూరు, అక్టోబరు 13 ప్రభాతవార్త :** బడుగు, బలహీన వర్గాల పిల్లల కోసం గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి 17 వైద్య కళాశాలలకు శ్రీకారం చుడితే అందులో 12 కళాశాలలను ప్రైవేటీకరణ చేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవడం దారుణమని మాజీ మంత్రి, వైసీపీ పీఏసీ సభ్యులు ప్రసన్నకుమార్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కోవూరులోని వైసీపీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల పేద విద్యార్థులు వైద్య విద్యను అభ్య సించాలనే ఉద్దేశంతో రాష్ట్రంలో గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా బడ్జెట్‌లో వేల కోట్లు కేటాయించి వైద్య కళాశాలల ఏర్పాటుకు శ్రీకారం చుడితే ప్రస్తుత కూటమి ప్రభుత్వం వాటిని ప్రైవేటీకరణ చేయాలని నిర్ణయం తీసుకోవడం దారుణమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దుర్మార్గపు ఆలోచనలతో వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ వైపు దృష్టి పెడుతున్నారని, ఇందుకు వ్యతిరేకంగా తాము పోరుబాట చేపడుతున్నామన్నారు. ఇందులో భాగంగా కోటి సంతకాల సేకరణతో పాటు దశలవారీగా నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. గత ప్రభుత్వంలో ఐదు కళాశాలలను పూర్తి చేయడంతో ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఐదు వేల కోట్లతో ప్రస్తుతం అసంపూర్తిలో ఉన్న కళాశాలకు జీవం వస్తుందన్నారు. కానీ ఈ కూటమి ప్రభుత్వం ఏర్పాటైన ఈ 16 నెలల్లో 2 లక్షల కోట్లు అప్పు చేశారని, ఆ డబ్బంతా ఏమి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు.

**- సిట్ దర్యాప్తులో అంతా అనుకూలమే..** ఈ కూటమి ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కల్తీ మద్యాన్ని సిట్ దర్యాప్తు చేయాలని ఆదేశాలు ఇవ్వడం దారుణమన్నారు. సిట్ అంటే చంద్రబాబు నాయుడు జేబులో మనుషులేనని, వారంతా ప్రభుత్వానికి అనుకూలంగానే నివేదిక ఇస్తారన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రికి కల్తీ మద్యంపై ప్రధానమంత్రి మోడీని కలిసి సీబీఐ ఎంక్వైరీ వేస్తే అసలు నిజాలు బయటకు వస్తాయని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. సీబీఐ కాకుండా మీకు వత్తాసు పలికే సిట్‌కు దర్యాప్తు అధికారం ఇస్తే వారంతా ప్రభుత్వానికి అనుకూలంగానే నివేదిక ఇస్తారన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఇంకా నిద్రావస్థలో ఉన్నారని, రాష్ట్రం ఒకవైపు అన్ని రంగాల్లో విఫలమవుతున్నా ఉప ముఖ్యమంత్రి ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. అవినీతి, అక్రమాలు, రౌడీయిజం, మర్డర్లు, గంజాయి, కల్తీ మద్యంతో రాష్ట్రంలో ఏరులై ప్రవహిస్తున్నా ఉప ముఖ్యమంత్రి ఎందుకు మౌనంగా ఉంటున్నారన్నారు. ప్రశాంతమైన నెల్లూరు జిల్లాలో 2025లో 25 హత్యలు జరిగినా పోలీస్ శాఖ ఏం చేస్తుంది అని ప్రశ్నించారు. జిల్లాలో ఇద్దరు మంత్రులు ఉన్నా ఎందుకు మాట్లాడడం లేదో ప్రజలకు అర్థం కావడం లేదన్నారు. ప్రధానమంత్రి మోడీ ఇప్పటికే రాష్ట్రంలో సర్వే చేయించారని, కూటమి ప్రభుత్వంలో ఉన్న దాదాపు 95ఎమ్మెల్యేల మీద ప్రజల్లో వ్యతిరేకత ఉందని నివేదికలు వచ్చాయన్నారు. ముందుగా రాష్ట్రంలో గంజాయి, నకిలీ మద్యం అమ్మేవారిని ఏ పార్టీ వారైనా అదుపులోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నెల 28వ తేది జరిగే ర్యాలీలో తనతో పాటు మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్‌ను కూడా ఆహ్వానించామని, అందరూ కలిసి ఈ ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో 60 వేల సంతకాలు సేకరణ చేసే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో 43 వేల బెల్టు షాపులు ఒక్క సంతకంతోనే అప్పటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చర్యలు తీసుకుంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు వచ్చాక 70 వేలకు పైగా బెల్టుషాపులు పుట్టుకొచ్చాయన్నారు. అన్ని అక్రమ మద్యం బెల్టుషాపులు ప్రజాప్రతినిధులు కనుసన్నల్లోనే జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు నియోజకవర్గ సమన్వయకర్త అనిల్‌బాబు, ఏపీఎల్‌డీఏ చైర్మన్ విజయ్‌కుమార్, జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు నరసింహులురెడ్డి, జిల్లా వైసీపీ ఉపాధ్యక్షుడు రాధాకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్‌రెడ్డి, యాక్టివ్ కార్యదర్శి సుబ్బారెడ్డి, గాజుల మల్లికార్జున ఐదు మండలాల కన్వీనర్లు అనూప్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, సతీష్‌రెడ్డి, నవీన్‌కుమార్ రెడ్డి, శేషగిరిరావు, షాహుల్‌తో పాటు నియోజకవర్గంలోని భారీస్థాయిలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, ఉన్నారు.

## సీపీఆర్‌పై అవగాహన కార్యక్రమం



**నెల్లూరు, అక్టోబర్ 13, ప్రభాతవార్త -వైద్యం** నెల్లూరులోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ స్పాస్టిక్ సెంటర్లో 13వ తేదీ సోమవారం నుండి 17వ తేదీ వరకు ఐదు రోజుల పాటు సీపీఆర్ అవగాహన కార్యక్రమాన్ని చేపట్టామని ఎంఎస్‌ఆర్ స్పాస్టిక్ సెంటర్ కోఆర్డినేటర్ దాసరి రాజేంద్ర ప్రసాద్, మేనేజింగ్ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ వాకాటి విజయ్ కుమార్‌రెడ్డి ఆదేశాలు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ వారి ఉత్తర్వుల మేరకు సీపీఆర్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు సోమవారం ఉపాధ్యాయులుకు, పిల్లలకు వారి తల్లిదండ్రులకు, రెడ్ క్రాస్ ఆఫీస్ సిబ్బందికి, ఆగిపోతున్న గుండె, ఊపిరితిత్తులు తిరిగి పని చేసేలా చేయడాన్ని సీపీఆర్ అంటారని, ఆ సీపీఆర్ ను ఎలా చేయాలో తెలియజేశామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ కోఆర్డినేటర్, మేనేజింగ్ కమిటీ సభ్యులు బయ్యా ప్రసాద్, సెక్రటరీ పి.మస్తానయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## వేతనాలు మంజూరు చేయండి



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబర్ 13, ప్రభాత వార్త** మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయా లని సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని తిక్కన భవన్లో జరిగిన ప్రజా విజ్ఞప్తుల దినంలో కలెక్టర్ శుక్ల మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూ నియన్ అధ్యక్షులు తుమ్మారెడ్డి రేవతి కార్యదర్శి రెహానా బేగములు కలెక్టర్ శుక్లాకు వినతి పత్రం సమర్పించారు. అనంతరం విలేకరులతో మా ట్లాడుతూ జూలై ఆగస్టు నెలలకు రావలసిన వేతనాలు పెండింగ్లో ఉన్నాయని సెప్టెంబర్ నెల పూర్తి అయిన బిల్లులు అందడం లేదన్నారు దానివల్ల మధ్యాహ్నం భోజనం పెట్టడం కష్టమవుతుందన్నారు. వెంటనే బిల్లును మంజూరు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలను తనీఖి చేసిన సిఐ వేమారెడ్డి



**సంగం అక్టోబర్ 13 ప్రభాతవార్త** సంగం మండలం పెరమన వద్ద జాతీయ రహదారిపై సిఐ వేమారెడ్డి తనీఖి నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులకు ఆయన అవగాహన కల్పించారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ దరించాలని సూచించారు. వాహనదారులు వాహనాలను వేగంగా నడపరాదని హెచ్చరించారు. ప్రతి వాహనదారుడు రోడ్డు నియమ నిబంధనలు పాటించాలని,క్షేమంగా గమ్యాల్యకు చేరాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట ఎస్ఐ రాజేష్ కూడా ఉన్నారు.

## టపాసుల విక్రయానికి అనుమతులు తప్పనిసరి



**ఇందుకూరుపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త** టపాసుల విక్రయించాలంటే అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్సై నాగార్జునరెడ్డి తెలిపారు. సోమవారం ఇందుకు సంబంధించి ఎస్సై విలేకర్లసమావేశం నిర్వహించి మా ట్లాడారు. దీపావలి పండుగ సందర్భంగా టపాసుల విక్రయదారులు తప్పని సరిగా అను మతులు తీసుకోవాలని చెప్పారు. అనుమ తులు తీసుకోకపోతే ట పాసులు విక్రయించే దుకాణాలపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందన్నారు. టపాసులు విక్రయించే దుకాణాలు ఊరికిబయట ఉండేలా చూసుకోవాలని తెలియజేశారు.




## పాలవల్లి పద్మనాభ రెడ్డి మృతి బాధాకరం

### మాజీ ఎమ్మెల్యేలు కాటంరెడ్డి, రామిరెడ్డి



**కావలి, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** కావలి పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాలవల్లి పద్మనాభిరెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమని మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, కావలి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిలు తెలియజేశారు. ఆదివారం రాత్రి బోగోలు మండలం మంగమూరు క్రాస్ రోడ్డు వద్ద రోడ్డు ప్రమాదంలో పాలవల్లి పద్మనాభరెడ్డి మృతిచెందరం జరిగింది. ఈ సందర్భంగా సోమవారం ఆయన పార్థివదేహానికి మాజీ ఎమ్మెల్యేలు కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, రామిరెడ్డి రెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిలు పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది. పార్టీకి సేవలందించిన పాలవల్లి పద్మనాభరెడ్డి పార్థివ దేహం పై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను కప్పడం జరిగింది. పట్టణంలోని పలువురు ప్రముఖులు కూడా పద్మనాభరెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడారు నిరాడంబరమైన వ్యక్తి పద్మనాభ రెడ్డి అని ప్రజలకు చేరువలో ఉంటూ తనదైన శైలిలో ప్రజాసేవ చేస్తూ పార్టీలకతీతంగా మన్ననలను పొందిన వ్యక్తి అని తెలియజేశారు. ఆయనను కోల్పోవడం నాకు ముఖ్యంగా తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులను ఎవిధంగా ఓదార్చాలో అర్థం కావడం లేదని బాధను వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు

**మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి** పాలవల్లి పద్మనాభరెడ్డి మృతిచెందరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి , వారి కుటుంబ సభ్యులకు తీరనిలోటు అని తెలియజేశారు.అందరితో స్నేహంగా ఉంటూ అందరి మన్ననలు పొందిన మంచిమిత్రుడిని కోల్పోవడం బాధాకరమని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీలోనూ తర్వాత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోనూ అనేక సేవలు అందించి పార్టీ కోసం నిరంతరం పాటుపడి సేవ చేసిన వ్యక్తి పద్మనాభరెడ్డి అని తెలియజేశారు. ఆయన మరణ వార్త విని తీవ్ర దిగ్భ్రాంతికి గురి కావడం జరిగిందని తెలియజేశారు. ఆయన కుటుంబానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## రోజా నీ నాలుక కోస్తా



**నెల్లూరు, అక్టోబర్ 13 ప్రభాత వార్త -వైద్యం** కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వ లేకనే వైసీపీ నేతలు డైవర్షన్ పాలి టిక్స చేసేందుకు కల్తీ మ ద్యం వ్యవహారాన్ని తెరపైకి తెస్తున్నా రం టూ అసలు కల్తీ మద్యం వ్యవహారాన్ని తెరపైకి వచ్చింది గత వైసీపీ ప్రభుత్వహ యాంలోనే కాదా అంటూ నెల్లూరు నగర టీడీపీ మహిళ అధ్యక్షురాలు కప్పిర రేవతి ధ్వజమెత్తారు. నెల్లూరు టీడీపీ కార్యాలయంలో సోమవారం ఆమె మీడియా సమావేశం ఏర్పాటు చేసి వైసీపీ నేత, మాజీ మంత్రి రోజాపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మాట మీద నిలకడ లేకపోవడం వల్లే రోజాను తైతక్కల రోజా అని పిలవాల్సి వస్తోందంటూ ఆమె ఘాటు వ్యాఖ్యలు చేశారు. మొలకలచెరువులో ఇటీవల వెలుగు చూసిన కల్తీ మద్యం వ్యవహారానికి గత వైసీపీ ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని ఆమె డిమాండ్ చేశారు. పీనుగు పోయినా ఆ పీనుగ చేసిన పాపం ఇంకా అక్కడ అక్కడ కనిపిస్తూనే ఉంది. తైతక్కల రోజా అంటూ వ్యంగాస్త్రాలు విసిరారు. మీ హయాంలో నాసిరకం మద్యంతో ప్రజల రక్తాన్ని స్ట్రా వేసి మరీ పీల్చేశారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని వ్యాఖ్యానించారు. మీ పాపాల్ని తుడిచే ప్రయ త్నంలోనే మొలకల చెరువులో కల్తీ సారా వ్యవహారం వెలుగులోకి వచ్చిందనే విషయం తెలుసుకోవాలన్నారు. టీడీపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి తట్టుకోలేక వైసీపీ డైవర్ట్ పాలిటిక్స్ చేస్తుందని మండిపడ్డారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో ఈ కల్తీ సారా పాపం పురుగు పోసుకుందన్నారు. దాన్ని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బయట పెట్టిందన్నారు. మొలకల చెరువు కల్తీ సారా అంశాన్ని బయట పెట్టింది కూటమి ప్రభుత్వం కాదా అంటూ ప్రశ్నించారు. ప్రభుత్వంలోని ఎక్సైజ్ అధికారులు, మేము ప్రక్షాళన చేస్తుంటే.. ఆ పాపాన్ని ప్రభుత్వంపై నెడుతున్నారంటూ ధ్వజమెత్తారు. గొడ్డలి పోటు నుంచి గులకరాయి వరకు మీ డ్రామాలు చూశామన్నారు. తప్పు మీరు చేయడం.. నెపాన్ని మా మీద నెట్టడం మీకు అలవాటేగా అని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో నువ్వు ఎన్ని చేశావో ప్రజలందరికి తెలుసు అన్నారు. టీడీపీ జోలికి వస్తే మీ అంతు చూస్తామని.. టీడీపీ ప్రభుత్వం గాని, మమ్మల్ని గాని గోమేట్ అంటే నీ నాలుక మీద వాత పెడతాం అన్నారు. మీ వైసీపీ ప్రభుత్వంపై రాజశేఖర్‌రెడ్డి ఆత్మ ఘోషిస్తుందని తెలిపారు. సిగ్గు లేకుండా ఆరోపణ చేయడం సరికాదన్నారు. టీడీపీ ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న అభివృద్ధిని చూసి తట్టుకోలేక విమర్శలు చేస్తు న్నారని, మరో సారి ముఖ్యమంత్రిని ఎవరైనా మాట్లాడితే నీ నాలుక కోస్తామని కప్పిర రేవతి అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీదేవి, శ్రీలక్ష్మి, మంజుల, తులసి, అనుష, లత, సునీత, ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

## వినతులు స్వీకరించిన జిల్లా ఎస్పీ



**నెల్లూరు క్రైమ్, అక్టోబర్ 13, ప్రభాత వార్త** నగరంలోని ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ (గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్య క్రమంలో జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల పాల్గొని బాధితుల నుండి వినతులు స్వీకరించారు. ప్రజా ఫిర్యాదుల పట్ల అలసత్వం ఉండరాదని, ప్రజలతో జవాబుదారీగా వ్యవహరించి పిటీషన్లను పరిష్కరించాలని ఈ సందర్భం గా ఆమె సిబ్బందిని ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, చట్టపరిధిలో పరిష్కారం చూపాలని పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో ఎస్పీ స్వయంగా మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి మొత్తం 125 ఫిర్యాదులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఇందుకూరుపేటకి చెందిన వ్యక్తిని, టెలిగ్రామ్ నందు బిట్ కాయిన్ ట్రేడింగ్ కొరకు ఒక వ్యక్తి సంప్రదించి, అధిక సొమ్ము సంపాదించవచ్చని ఆశ చూపించి, ఒక వ్యక్తి ఫోన్ ద్వారా సంభాషించి, ఆరు లక్షలు పెట్టుబడి పెట్టించి, ఎటువంటి నగదు తిరిగి ఇవ్వకుండా, అడిగితే సరిగా స్పందించకుండా ఉండడంతో, మోసపోయానని, విచారించి న్యాయం చేయాలని కోరారు. నెల్లూరు టౌన్‌కి చెందిన మహిళ, తన పాతికేళ్ళ కుమార్తె ఆగస్టు నెల నుండి కనిపించడం లేదని, దర్గామిట్ట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు, ఆచూకీ కనుగొని అప్పగించాలని కోరారు. ముత్తుకూరుకి చెందినటువంటి వ్యక్తి, తాను దివ్యాంగుడునని, 30 ఏళ్ళ నుండి బతుకుదెరువు కోసం ముత్తుకూరు పరిధిలో నివసిస్తున్నట్లు, తనకు ఉన్న 30 అంకణాల స్థలంను అదే గ్రామానికి చెందిన మల్లికార్జున అనే వ్యక్తి ఆక్రమించుకొని, తనని, తన కుటుంబాన్ని ఇబ్బంది పెడుతున్నట్లు, విచారించి న్యాయం చేయాలని కోరారు. దగదర్తికి చెందిన మహిళను, తన భర్త కొట్టి గాయపరిచి చిత్రహింసలు గురి చేసినట్లు, దగదర్తి స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు, ప్రస్తుతం తన భర్త, తన మరిదితో కలిసి భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు, తన కొడుకుని బలవంతంగా తీసుకుపోవాలని తన అత్త ప్రయత్నిస్తున్నట్లు, అందువల్ల విచారించి వారిపై తగు చర్యలు తీసుకోవాలని తనకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రూరల్ డీఎస్పి గట్టమనేని శ్రీనివాసరావు, ఎస్‌బి డిఎస్‌పి శ్రీనివాసరావు, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి, పిసిఆర్ సిఐ భక్తవత్సల రెడ్డి, ఎస్‌బి 2, సిఐ శ్రీనివాసరెడ్డి, కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్చరీ అసోషియేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా

### పావురాల వేణు ఎంపిక




**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబర్ 13, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్చరీ అసోషియేషన్ జనరల్ బాడి సమావేశాన్ని విశాఖపట్నంలో నిర్వహించారు. అనం తరం రాష్ట్ర అర్చరీ అసోషియేషన్ నూతన కార్య వర్గాన్ని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. అసోషియేషన్ నూతన చైర్మన్‌గా చెరుకూరు సత్య నారాయణ, అధ్యక్షులుగా సినీహీరో నందమూరి బాలకృష్ణ కుమార్తె నందమూరి తేజస్విని ఎంపికయ్యారు. అలాగె కార్యదర్శిగా వెంకటరమణ, సంయుక్త కార్యదర్శిగా జిల్లా ఆర్చరీ అసోషియేషన్ కార్యదర్శి పావురల వేణు లు ఎంపికయ్యారు. కాగా నగరానికి చెందిన వేణు రాష్ట్ర అసోసియేషన్‌లో సభ్యులుగా ఎంపిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## కార్పొరేషన్ పి.జి.ఆర్.ఎస్ కు వచ్చిన అర్జీలు 68



**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబర్ 13, ప్రభా తవార్త :** రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్ర జా సమస్యల పరి ష్కార వేదికను నెల్లూరు నగరపాలక సంస్థ కార్యా లయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సో మవారం నిర్వహించారు. కమిషనర్ వై.ఓ నందన్ కార్యక్రమంలో పాల్గొని ప్రజ ల నుంచి విజ్ఞప్తులను స్వీకరించారు. కమిష నర్ మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యం లో మురుగునీరు రోడ్లపై చేరకుండా డ్రైన్ కాలువల నిర్మాణం, మరమ్మత్తు పనులను అన్ని డివిజన్లలో చేపడు తున్నామని తెలిపారు.ఖాళీ స్థలాల యజమానులు వారి స్థలాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా సంబంధిత వార్డు సచివాలయ కార్యదర్శులు తెలియజేసి, స్థానికులకు ఎలాంటి సమస్యలు తలెతకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. డ్రైను కాలువలను ఆక్రమించి ఎలాంటి నిర్మాణాలను చేపట్టవద్దని, అక్రమ నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లో తొలగించి వేస్తామని కమిషనర్ హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందుకున్న విజ్ఞప్తులను నిర్దేశించిన సమయంలోపు శాశ్వత పరిష్కారం అందించాలని అధికా రులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో విభాగాల వారీగా అకౌంట్ సెక్షన్ 4, ఆప్కాస్ 6, ఇంజనీరింగ్ 15, హౌసింగ్ సెక్షన్ 24, పబ్లిక్ హెల్త్ 4, రెవెన్యూ 4, టౌన్ ప్లానింగ్ 7, పెన్షన్ 4, మొత్తం 68 వినతులను కమిషనర్ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్ మోహన్ రావు, సిటీ ప్లానర్ హిమబిందు, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కనకాద్రి, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆత్మనిర్బర భారత కార్యశాల



**బుచ్చి అక్టోబర్ 13 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డి పాళెం అర్బన్ అద్యక్షులు రామి శెట్టి కళ్యాణ్ కుమార్ ఆధ్వర్యంలో బుచ్చి రెడ్డిపాళెం అర్బన్ ఏరియాలోని భారతీయ జనతాపార్టీ కార్యాలయంలో ఆత్మ నిర్భర భారత మండల సమావేశం జరిగింది. ఈకార్యక్రమంలో ముఖ్య అతిధులుగా బుచ్చిరెడ్డిపాళెం అర్బన్ బిజెపి ఇన్‌చార్జి మా రుబోయిన శ్రీనివాసులు,మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు కరణం సుభాషిణి జిల్లా ఉపాధ్యాక్షులు కాసా శ్రీనివాసులు ,జిల్లా కార్యదర్శి ఆలూరు నాగవేణి పాల్గోన్నారు. అత్మ నిర్బర పేరుతో సెప్టెంబర్ 25 వ తేది పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతి నుండి డిసెంబర్ 25 వ తేది మాజీ ప్రధానమంత్రి గౌరనీయులు అటల్‌బిహారీ వాజ్‌పాయి జయ వంతి వరకు ఆత్మనిర్బర్ పేరుతో స్వదేశి వస్తువులు వినియోగించాలా విదేశి వస్తువులను వినియోంగాలా విదేశి వస్తువులను బహిష్కరించాలని నిర్ణయించడం జరిగింది. స్వదేశి వస్తువులను వినియోగించి,విదేశి వస్తువులను బహిష్కరిస్తామని ఆత్మ నిర్బర్ ప్రతజ్ఞి చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు రామిశెట్టి మోహన్‌బాబు, ఆత్మనిర్బర్ భారత్ అర్బన్ కన్వీనర్ సోమ లక్ష్మయ్య,కో కన్వీనర్ గాదంశెట్టి సురేష్,బిజెపి సీనియర్ నాయకులు కోప్పోలు మస్తానయ్య, మాచవరం శ్రీనివాసులు, అర్బన్ ప్రధాన కార్యదర్శి గోలి సురేంద్ర, కిసాన్‌మోర్చ జిల్లా ఉపాధ్యాక్షులు పార్లపల్లి మహేష్‌నాయుడు, అర్బన్ ఉపాధ్యాక్షులు యారాసి రామారావు, కోణం శ్రీనివాసులు,అర్బన్ కార్యదర్శి బొందిలి శాలిని రాణి,కాసా వెంకట్‌నాగార్జున,అర్బన్ మహిళా మోర్చ అద్యక్షురాలు జడపల్లి రమణమ్మ, బిజెవైఎం అద్యక్షులు తానా మ ణికంఠ, కార్యకర్తలు పాల్గోన్నారు.

## నకిలీ మద్యం తయారీ, విక్రయాలపై చర్యలు

### తీసుకోవాలి: ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి



**నెల్లూరు క్రైమ్, అక్టోబర్ 13,ప్రభాతవార్త:** వైఎస్ఆ ర్సిపి ఆధ్వర్యంలో పార్టీ నాయకు లు కార్యకర్తలు ఎక్సైజ్ కార్యాలయాల ఎ దుట నిరసన కార్యక్రమం చేపట్టారు. నియోజకవర్గం సంబంధించి నెల్లూరు ఎక్సై జ్ ఇన్స్పెక్టర్ కార్యాలయం ఎదుట ఎమ్మె ల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వ ర్యంలో నిరసన కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నేతలే నకిలీ మద్యం సూత్రధారులుగా, చలామణి అవుతూ రాష్ట్రంలో నకిలీ మద్యాన్ని పెంచి పోషిస్తున్నారని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో మద్యం విషయంలో పారదర్శకతను పెంచి రాష్ట్రంలో అతి తక్కువ మద్యం షాపులు ఉండేలా చర్యలు తీసుకున్నామని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో నకిలీ మద్యం.. ఊసే లేకుండా ప్రభుత్వమే మద్యం షాపులు నిర్వహించి, బెల్ట్ షాపులను, పర్మిట్ రూములను వైఎస్ జగన్మోహన్ రెడ్డి రద్దు చేసి, విచ్చలవిడి మద్యానికి అడ్డు కట్ట వేసారని తెలిపారు. ఈరోజు అందుకు భిన్నంగా కూటమి ప్రభుత్వం అన్నిటినీ ప్రైవేటుపరం చేస్తూ పోతుందన్నారు. ఈరోజు మద్యం షాపులను కూడా చంద్రబాబు నాయుడు టిడిపి నేతలకు కట్టబెడుతూ నకిలీ మద్యాన్ని ప్రోత్సహిస్తున్నారని అన్నారు. టిడిపి నేతల చేతుల్లో ఉన్న మద్యం షాపుల్లో, నకిలీ మద్యం విచ్చలవిడిగా దొరుకుతుందన్నారు. అధికారి పార్టీ నేతలకు చెందిన షాపులు గనక.. ఈరోజు మద్యం షాపుల్లో తనిఖీలు చేయాలన్నా, కేసులు నమోదు చేయాలన్నా ఎక్సైజ్ అధికారులు భయపడే పరిస్థితికి వచ్చారన్నారు. ఈ పరిస్థితిలో నకిలీ మద్యం ఈ రాష్ట్రంలో ఏరులై పారుతుందన్నారు. నకిలీ మద్యం, చీప్ లిక్కర్‌తో పాటు గంజాయి విచ్చలవిడిగా దొరుకుతుండడంతో.. ఎక్కువమంది మత్తు కు బానిసై.. పట్టపగలే హత్యలు చేసే స్థితికి దిగజారి పోయారన్నారు. అలాగే కొంతమంది.. ఈ కల్తీ మద్యం తాగి .. ప్రాణాలు పోగొట్టు కుంటున్నారని.. వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కల్తీ మద్యం అమ్ముతున్న వారిపై ఎక్సైజ్ అధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని కోరారు. లేదంటే తమ పార్టీ భవిష్యత్తులో దీనిపై పెద్ద పోరాటం చేస్తుందన్నారు. అనంతరం ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి నేతృత్వంలో పార్టీ నాయకులు ఎక్సైజ్ పోలీసులకు వినతిపత్రం అందజేశారు.

**- ఎక్సైజ్ ఎస్ ఈ కార్యాలయం ఎదుట...** వైసిపి పిలుపు మేరకు ఆ పార్టీ నాయకులు బీవీనగర్‌లోని ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయం ఎదుట నకిలీ మద్యం విక్రయాలకు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో రూరల్ నియోజకవర్గం వైసీపీ నేత ఆనం విజయకుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఆందోళన అనంతరం ఎక్సైజ్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ శైలం ఆలయ కమిటీ ప్రత్యేక ఆహ్వాన కమిటీ సభ్యులుగా

### వాయిగండ్ల వెంకట్ ప్రమాణస్వీకారం



**నెల్లూరు , అక్టోబరు 13 ప్రభాతవార్త విద్య :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలం ఆలయ ప్రత్యేక ఆహ్వాన కమిటీ సభ్య లుగా వర్చ్యుసా లైఫ్ స్పేసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సిఎండి వాయిగండ్ల వెంకట్ ప్రమాణస్వీకారం చేశారు. శ్రీశైలం దేవస్థానంలో జరిగిన ప్రమాణస్వీకార కార్యక్రమంలో దేవస్థానం ఇ.ఓ.శ్రీనివాసరావు పాల్గొని ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు.అనతరం ఆలయ చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు , మిగి లిన సభ్యులతో కూడా ప్రమాణస్వీకారం చేయిం చా రు. ఈ సందర్భగా వాయుగండ్ల వెంకట్ మా ట్లడుతూ ఆలయ అభివృద్ధికి శక్తివంచన లేకుండా లేకుండాకృషి చేస్తామన్నారు. తన పై నమ్మకంతో ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకు ంటూ ఆలయ ప్రాచుర్యాన్నిదశదిశలా వ్యాప్తి చేసేందుకు పాటుపడతామన్నారు . ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్, ఆదోని ఎమెల్యే పార్థసా రధి తదితరులు పాల్గొన్నారు.కాగా తమ సంస్థ అధినేతకు శ్రీశైలంలో భక్తులకు సేవచేసే అవకాశం లభించడంపై వర్చ్యుసా లైఫ్‌స్పేసెస్ కంపెనీ సిఇయం లు అభినవరాజు, సుధాకర్, సత్తార్, విజయకుమార్, కాంచనప్రసాద్ , సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.